# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 21, డిసెంబర్ 2023 | 16 పేజీలు


## పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేయాలి



16లో..

**రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రానున్న పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్ జాబితా తయారీతో పాటు ఎన్నికల పకడ్బందీ నిర్వహణకు సర్వం సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం హైదరాబాద్ నుంచి వీడియో

# అప్పుల కుప్పగా... తెలంగాణ

**సభలో ఓరుగల్లు అంశాన్ని ప్రస్థావించిన మంత్రి సురేఖ....**

వివరాలు 2 లో..



**ఎమ్మెల్యే హరీష్‌రావుపై మండిపడ్డ మంత్రి కొండా సురేఖ**

**శ్వేత పత్రం విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం**

**బడ్జెట్ నిధులు ఖర్చు చేయకపోవడంపై అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం**

**అసెంబ్లీలో చర్చకు వచ్చిన ఓరుగల్లు విషయం**

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో బుదవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేసింది. ఈ శ్వేత పత్రంపై చర్చ జరుగగా అధికార పార్టీ మంత్రుల ఎమ్మెల్యే మధ్య మరియు ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేల మధ్య అసెంబ్లీలో మాటల యుద్ధం తీవ్ర పథాక స్థాయికి చేరింది. కాగా రాష్ట్ర అసెంబ్లీలో ఓరుగల్లులో జరిగిన అభివృద్ధి పనులపై అనవసరమైన ఖర్చులు చేశారని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. పలువురు అధికార పార్టీ మంత్రులు మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియమకాలతో 1400 మంది తెలంగాణ ప్రాంత విద్యార్థుల ఆత్మ బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర 2014లో మిగులు బడ్జెట్‌గా ఉండగా నాటి టిఆర్ఎస్, బిఆర్ఎస్ కేసిఆర్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రషాన్ని అప్పల కుప్పగా మార్చారని అనవసరపు వృదా ఖర్చులు కమీషన్ల కోసం భారీ ప్రాజెక్టుకు వ్యయం పెంచుతూ నిర్మాణం చేశారని గత ప్రభుత్వ వైఫల్యాలను తూర్పార పట్టారు. కాగా ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ శాసన సభ్యులు హరీష్‌రావు, కేటీఆర్‌లు శాసన సభలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో పది సంవత్సరాల్లో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తమ అధినేత మాజీ సీఎం కేసిఆర్ తీర్చిదిద్దారని గతంలో 50 సంవత్సరాలు ఉమ్మడి రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అదోగతి పాలైందని గతంలో జరిగిన వైఫల్యాలను తూర్పారా పట్టగా అందుకు కౌంటర్‌గా రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటి సీఎం బట్టివిక్రమార్క, అధికార పార్టీ ఎమ్మెల్యేలు రాష్ట్ర మంత్రులు శ్రీమతి కొండా సురేఖ కోమటి రెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, రేవూరి ప్రకాష్‌రెడ్డిలు మాట్లాడుతూ గత ప్రభుత్వం తెలంగాణ ప్రజలపై అప్పులు భారాన్ని మోపిందని 6,71,767 వేల కోట్ల రూపాయలను తెలంగాణ ప్రజలపై అప్పుమోపిందని దీంతో తెలంగాణ అప్పుల కుప్పగా మారిందని సభలో నాటి బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంతో అసెంబ్లీలో అధికార ప్రతిపక్షాల సభ్యుల మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది.

**సభలో ఓరుగల్లు అంశాన్ని ప్రస్థావించిన మంత్రి సురేఖ....**

అప్పులపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయగా శాసన సభ స్పీకర్ చర్చ కొనసాగింప చేయగా ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ మాట్లాడుతూ ఓరుగల్లులో జరిగిన అభివృద్ధిపై సభలో మాట్లాడుతూ చారిత్రాత్మకమైన ఓరుగల్లు సెంటర్ జైలును కూల్చివేసి అధునాతన ఆసుపత్రిని నిర్మిస్తున్నామని కోట్ల రూపాయలు దుబారా ఖర్చులు చేశారని ఓరుగల్లులో ప్రస్తుతం ఎంజిఎం ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు సైతం గత ప్రభుత్వం కల్పించలేదని డాక్టర్ల కొరత మందుల కొరత ఉండేదని నాణ్యమైన వైద్యాన్ని అందించని ప్రభుత్వం కమీషన్ల కోసమే పెద్ద ఆసుపత్రి నిర్మాణం చేపట్టిందని గతంలో ఓరుగల్లులో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టిస్తామని హామి ఇచ్చిన ప్రభుత్వం ఒక్క పేదవాడికి కూడా డబుల్‌బెడ్‌రూమ్ కట్టించలేక పోయిందని మంత్రి కొండా సురేఖ గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. కాగా మంత్రి కొండ సురేఖ మాట్లా దుతుండగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు అడ్డు తగలడంతో

16 పేజీలో...

## ఓటరు జాబితా దరఖాస్తుల పరిశీలన వేగవంతంగా... చేపడుతాం



16లో..

*మహబూబాబాద్,డిసెంబర్20,ప్రభాతవార్త*

ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు సవరణ వంటి ధరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతంగా చేపడుతామని జిల్లా కలెక్టర్ శశాంక ఉన్నతాధికారులకు నివేధించారు. బుధవారం ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయంలో హైద్రాబాద్ నుండి ఎలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్, అధికారులు సర్పరాజు, లోకేష్‌కుమార్‌లు జిల్లా కలెక్టర్‌లతో రానున్న ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ నియోజకవర్గంలో

## ప్రభుత్వ ఆస్తులను.. పరిరక్షించాలి



మాట్లాడుతున్న కలెక్టర్ శశాంక

*మహబూబాబాద్,డిసెంబర్20,ప్రభాతవార్త*

మహబూబా బాద్ జిల్లాగా ఆవిర్భవించిన అనంతరం అభివృద్ధి చేపట్టేందుకు ప్రభుత్వ ఆస్తులు అవసరమని సంబందిత అధికారులు సంయుక్తంగా సమన్వయంతో పరిరక్షించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. బుధవారం ఐడిఓసిలో జిల్లా అటవీశాఖ అధికారి రవికిరణ్‌తో కలసి సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ భూములు పరిర క్షించేందుకు మున్సిపాలిటి, రెవెన్యూ, పోలీస్, అటవీశాఖలు సంయుక్తంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భవనాలు, కమ్యూనిటిహాల్స్, రహదారుల కొరకు సర్వే చేపట్టి సరిహద్దులు ఏర్పాటు చేయాలని సర్వే అధికారులను ఆదేశించారు. ముందుగా ప్రభుత్వ స్థలాన్ని అటవీశాఖ అధికారులు ఫెన్సింగ్‌తో ఆదీనంలోకి తీసుకోవాలని సూచించారు. తదనంతరం హద్దులు చేపట్టి స్థలాలను ప్రభుత్వ

## మొబైల్స్ రికవరీలో... ములుగు పోలీసులు.. భేష్

16 పేజీలో...

- 100 మొబైల్స్ రికవరీ చేసిన ఘనత
- ఐటీ కోర్ టీంను అభినందించిన ఎస్పీ గౌస్ ఆలం



9 పేజీలో...

*ములుగు, డిసెంబర్ 20, ప్రభాతవార్త :*

ప్రజలు పోగొట్టుకున్న మొబైల్స్‌ను రికవరీ చేయడంలో ములుగు పోలీస్‌ల పనితీరు అభినందనీయంగా ఉంది. ఈ మేరకు ఐటీ కోర్ టీంను ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం బుధవారం అభినందించారు. మొబైల్ మిస్సింగ్ కేసులు చేదించే దిశగా సిఈఐఆర్ పోర్టల్ ను మే 5,

# పర్మిట్ రూంలా, మినీ బార్లా?

**-క్షేత్రస్థాయిలో కొరవడిన పర్యవేక్షణ**

**-చోద్యం చూస్తున్న అభ్కారి శాఖాధికారులు**




పరకాల- ప్రభాతవార్త:

మద్యం షాపుల పర్మిట్ రూంలపై ఎక్సైజ్ పోలీస్ అధికారుల పర్యవేక్షణ కొరవడింది. అమ్మకాలపై దృష్టిపెట్టిన అధికారులు పర్మిట్ రూంలను పట్టించుకోవడం లేదు. దీంతో లైసెన్స్ దారులు ఇష్టమొచ్చిన రీతిలో పర్మిట్ రూంలు నడిపి స్తున్నారు. పరకాలలో ఉన్న పర్మిట్ రూంలు కూడా నిబంధనలకు లోబడి లేవని బహిరంగ వినిపిస్తున్నాయి. దీంతో మద్యం మాఫియా ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతుంది. ప్రస్తుతం పరకాల పట్టణంలో 9 మద్యం దుకా ణాలు, 1 బారు ఉంది. మద్యం దుకాణాన్ని దక్కించుకున్న యజమానులకు లైసెన్స్ ఫీజులోనే పర్మిట్ రూం ఫీజును కలిపేశారు. దీంతో ప్రతి మద్యం దుకాణాల వద్ద పర్మిట్ రూంను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కానీ నిబంధనలకు విరుద్దంగా మద్యం అమ్మ కాలు జరుగుతున్నా అబ్కారి శాఖ అధి కారులు చోద్యం చూస్తున్నారు.

**పర్మిట్ రూమ్‌లో తినుబండారాలు....**

పర్మిట్ రూంలో మద్యం తాగే వారికి కావాల్సి న వెజ్, నాన్‌వెజ్ తినుబండారాలు కూడా వ్యాపా రులు అందిస్తూ వాటికి ఛార్జ్ చేస్తున్నారు. మద్యం అమ్మకాలు ఎక్కువగా జరిగేందుకు, రోడ్ సైడ్ నిలబడ కుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ పర్మిట్ రూంలకు అనుమతుల్చింది. ఈ అను మతుల ప్రకారం మద్యం కొన్న వారు పర్మిట్ రూంలో తాగి వెళ్లేలా నిబంధనలు పెట్టారు. పర్మిట్ రూంలో గంటల తరబడి కూర్చునే అవకాశం లేదు. కానీ మద్యం వ్యాపారులు తమ వ్యాపారాన్ని చక్కదిద్దు కునేందుకు గంటల తరబడి మద్యం తాగేందుకు అవకాశం కల్పించడంతో యాజ మానులకు కూడా లాభాలు ఎక్కువగా వస్తున్నాయి. మద్యం మత్తులో ఏం తింటున్నారో తెలియని పరిస్థితి. పర్మిట్ రూంల వద్ద ఏర్పాటు చేసుకుంటున్న ఆహార పదార్థాల స్టాళ్ల నుంచి కూడా అధికంగానే వసూలు చేస్తున్నారు. ఉదయం నుంచే పర్మిట్ రూంలలో సిట్టింగులు నిర్వహించి బాగా తాగి చుట్టు పక్కల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తలపెడుతున్నారు.

**-రోడ్డుపైనే పార్కింగ్... ఇబ్బందుల్లో ప్రజలు...**

మద్యం షాపులకు అనుమతలిచ్చేటప్పుడు యజమానులు పార్కింగ్ కోసం స్థలం ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులు మద్యం వ్యాపా రులకు ఆదేశాల్చినప్పటికి ఎక్కడా అమలు పర్చడం లేదు. ఏవైనా షాప్ ముందు కూడా పార్కింగ్ లేక మందుబాబులు రోడ్లపేనే వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. దీంతో సాయంత్రం రోడ్ల వెంట మహిళలు వెళ్లేందుకు ఇబ్బ ందులు పడుతున్నారు. పరకాలలో 9 మద్యం దుకాణాలు, 1 బారు ఉన్నాయి. కానీ ఒక్కొక్క గ్రామంలో పదుల కొద్ది బెల్టుషాపులు బార్లను తలపిస్తున్నాయి. ప్రభుత్వం అనుమతి పొందిన వైన్ షాపుల్లో హోల్ సేల్ ధరలకు విక్ర యించాల్సి ఉండగా బెల్టుషాపులకు ఒక రేటు వినియోగ దారులకు మరో రేటే వసూలు చేస్తున్నట్లు వినియోగ దారులు తెలుపుతున్నారు. ఆన్‌లైన్ ద్వారా ఎప్పిటికప్పుడు మద్యం షాపుల పరిస్థితిని పరిశీలించేందుకు అవకాశ ముంటుంది. ఇక మద్యం దుకాణాల్లో కంప్యూటర్ బిల్లులు ఇవ్వడానికి ప్రింటర్ ఉండాలి. అవి కూడా కన్పించడం లేదు. అదేవిధంగా నాన్ డ్యూటి పెయిడ్‌ను విక్రయించకుండా ప్రతిషాప్‌లోనూ బార్ కోడ్ మిషన్ ఉండాల్సి ందే. ఇది అంతంత మాత్రమే ఉంటోంది. ఇక 21 ఏండ్ల కంటే తక్కువ వయసున్న వారికి మద్యం విక్రయించ రాదనే సూచిక బోర్డు ఏర్పాటు చేయని షాపులు న్నాయి. దుకాణాల ఎదుట ధరల పట్టిక ఉండాలి కానీ ధరల విషయంలో దుకాణదారులు సిండికేటై సీసాపై అధిక ధరను వసూలు చేస్తున్నారని పలు వురు ఆరోపిస్తున్నారు. కొత్త మద్య దుకా ణాలు ఏర్పాటై 20 రోజులు గడుస్తున్నా షాపులపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడింది దీంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. బెల్టుషాపుల్లో ధరలు ఒక్కో క్వార్టర్స్, హాఫ్ సీసాపై రూ.20 నుంచి రూ.40 వకు ఫుల్‌బాటిల్‌పై రూ. 40 నుంచి రూ.100 వరకు బెల్టు షాపుల నిర్వాహకులు వసూలు చేస్తున్నారు. ఇక మందు బాబులకు నచ్చిన స్నాక్స్ కూడా వండి పెడుతున్నట్లు కొందరు వినియోగ దారులు చెబుతున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు తాగుతూ వారి కుటుం బాలను నాశనం చేసుకుంటున్నారు. ఒకప్పుడు వాడవాడలా ఉండే సారా విక్రయ కేంద్రాల్లో నేడు దర్జాగా బెల్టుషాపులు నిర్వహిస్తున్నారు. దీంతో షాపులు ఆదాయం మూడు పువ్వులు... ఆరు కాయల్లా సాగుతోంది. నూతన సంవత్స రానికి స్వాగతం పలుకుతూ మరికొన్ని బెల్టుషాపులు నడి పిచేందుకు యజమానులు సిద్దమ వుతున్నారు. వైన్స్‌ల కన్నా బెల్ట్‌షాపులు నడిపితే బాగుండని లైసెన్స్ పొందిన యజమానులు చర్చించుకోవడం గనమార్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు బెల్టు షాపులపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

# బాస్కెట్ బాల్‌పోటీలకు నలందా విద్యార్థిని ఎంపిక

ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్



బుదవారం కాకాతీయయూనివర్శిటిలో జరిగిన సౌత్ జోన్ బాస్కెట్ బాల్ పోటీలలో నలందడిగ్రీ కళాశాల విద్యార్ది తులసి విజయం సాదించింది ఈ సందర్బంగా అబినందన సభ ఏర్పాటుచేసి ఘనంగా సన్మానించారు. ఈ నెల 25న బెంగుళూరులో జరిగే సౌత్ జోన్ బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యింది. తులసిని సన్మానించిన వారిలో కళాశాల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ, డైరెక్టర్‌డోలి సాదన, ప్రిన్స్‌పాల్ కృష్ణప్రసాద్, వైస్ ప్రిన్స్‌పాల్ కెబి శంకర్, పారామెడికల్ ఇన్‌చార్జీ కృష్ణారావు ,జూనియర్ కళాశాలప్రిన్స్‌పాల్ జి శ్రీపాల్‌రెడ్డి, అద్యాపకులు ఉన్నారు.

01 ఫొటో

# రేణుక టీచర్ సేవలు మరువ లేనివి

**విద్యార్థులకు నిబద్ధతతో ఉత్తమ బోధన**

**అడవిరంగాపూర్ సర్పంచ్ మేకల మహేందర్**

**పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. ఓదెలు**

వెంకటాపూర్, డిసెంబర్ 20, ప్రభాతవార్త :



ఎందరో విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దిన రేణుక టీచర్ సేవలు మరువ లేనివని అడవిరంగాపూర్ సర్పంచ్ మేకల మహేందర్ అన్నారు. ఇటీవల జరిగిన ఉపా ధ్యాయుల బదిలీలలో రేణుక టీచర్ గోవింరావుపేట మండలం ఇందిరా నగర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు బదిలీ పై వెళ్లింది. ఈ సందర్భాన్ని పురస్క రించుకొని బుధవారం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు టి. ఓదెలు అధ్యక్షతన వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. సర్పంచ్ మేకల మహేందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు సహజ ప్రక్రియ అని అన్నారు. ప్రధానోపాధ్యాయులు టి. ఓదెలు మాట్లాడుతూ పాఠశాలకు అత్యుత్తమ సేవలు అందించిన రేణుక మేడం కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కమలాకర్, వెంకటేష్, వెంకటేశ్వర్లు, శ్రీధర్ రెడ్డి, కృష్ణం రాజు, రాజశేఖర్, వనిత తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో ఘనంగా ప్రతీక్‌రెడ్డి వర్ధంతి

**వెల్లువలా తరలివచ్చి రక్తదానం చేసిన పార్టీ శ్రేణులు, అభిమానులు**

**పలు కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి అల్లుడు ప్రణవ్‌రెడ్డి**

నల్లగొండ అర్బన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:



రాష్ట్ర రోడ్డు, భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తనయుడు ప్రతీక్‌రెడ్డి 12వ వర్ధంతిని బుధవారం నల్లగొండ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మంత్రి నివాసంతో పాటు కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి మెమో రియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగారక్త దానం నిర్వహించారు. కళాశాలలో నూతనంగా నిర్మించిన కాన్ఫరెన్స్ హాల్‌ను ఎంజియు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గోపాల్‌రెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, పోటీ పరీక్షలకు సంబంధించి మెటీ రియల్ ప్రతి ఫౌండేషన్ చైర్మన్ గోనరెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. కళాశాలలో నిర్వహించిన ఉచిత రక్తదాన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు వెల్లువలా తరలివచ్చారు. నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డితో పాటు పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు రక్తదానం చేశారు. 260 మందికి పైగా రక్తదానం చేశారు. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా మరియమాత చర్చిలో ప్రతిక్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనాథశ్రమాలలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ప్రతీక్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా నిర్వహించిన పలు కార్యక్రమాలలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అల్లుడు ప్రణవ్‌రెడ్డి నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి, ప్రతి ఫౌండేషన్ చైర్మన్ ఎం.వి. గోనరెడ్డి, నల్లగొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, నల్లగొండ జెడ్పీటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపిపి మనిమద్ది సుమన్, తిప్పర్తి జెడ్పీటిసి పాశంరామ్‌రెడ్డి, డిసిసిబి డైరక్టర్ పాశం సంపత్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూకూరి రమేష్, కనగల్ మాజీ జెడ్పీటిసి నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ ఏసిహెచ్ పుల్లారావు, డాక్టర్ ఎన్సీ రాములు, కౌన్సిలర్లు జూలకంటి శ్రీనివాస్, కరుణాకర్‌రెడ్డి, ఇంతియాజ్, సమీర్, బొజ్జశంకర్, బాబా, బోగరి ఆనంద్, బుర్రి రజిత యాదయ్య, ఇబ్రహీం, నవీన్‌కుమార్, గడిగ హిమబిందు శ్రీనివాస్, ఖయ్యూం బేగ్, చిన్నాల అలివేలు జానయ్య, ప్రదీప్ నాయక్, కాంగ్రెస్ నాయకులు ఇంతియాజ్ హుస్సేన్, మందడి శ్రీనివాస్‌రెడ్డి, ఇంతియాజ్, కంచి మధుసూదన్, బాబా, ఇటికాల శ్రీనివాస్, వంగాల అనిల్‌రెడ్డి, దుబ్బ అశోక్ సుందర్, జూలకంటి సైదిరెడ్డి, గాలి నాగరాజు, ఏదుల్ల శ్రీధర్‌రెడ్డి, మామిడి కార్తీక్, గోలి రవి, పిల్లి రమేష్ యాదవ్, గాలి నాగరాజు, ఏదుల్ల శ్రీధర్‌రెడ్డి, పున్న పవన్‌కుమార్, సర్పంచులు, ఎంపిటిసిలు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అప్పుల కుప్పగా తెలంగాణ

మొదటి పేజి తరువాయి:



వారి ఇరువురి మధ్య వాగ్వివాదం జరిగింది. కాగా బుదవారం రోజంతా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన శ్వేత పత్రంపైనే చర్చ జరగుగా నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించిన నిధులను ఖర్చు చేయకపోవడం నాటి బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యం కాదా అని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు బిఆర్ఎస్ సభ్యులను ప్రశ్నించారు. ఏదేమైనా మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేడు అప్పుల కుప్పగా మారగా భవిష్యత్ ఏవిధంగా ఉండబోతుంతో నేడు రాష్ట్రంలో కొలువు దీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను ఏవిధంగా అమలు చేస్తుందో వేచి చూడాల్సిందే.



# బిఆర్ఎస్ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

**- అన్ని రంగాల్లో తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుంది**

**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్**



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

బాలసముద్రంలోని హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ హాజై మాట్లాడుతూ ఇప్పుడు కొత్తగా ఏర్పడినటువంటి ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తానని చెప్పి అసెంబ్లీ సాక్షిగా గత ప్రభుత్వంపై అనేక ఆరోపణలు చేస్తుందని అన్నారు. మా శాసన సభ్యుడు హరీష్‌రావు అడిగిన ప్రశ్నకు పొంతనలేని సమాధానాలు చెబుతున్నారని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సెంట్రల్ జైలును ఎందుకు కూల్చారని అన్నారని కానీ గత ప్రభుత్వాలు జైలు శిథిలావస్థలో ఉన్నాయని గుర్తించి దాన్ని కూల్చడం జరిగిందన్నారు. ప్రాథమిక హక్కులైనటువంటి విద్య వైద్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వ పాఠశాలను, వైద్యశాలలను మెరుగుపరిచేందుకు అందరికీ వైద్య సదుపాయం అందుబాటులో ఉండాలని సంకల్పంతో రూ. 1100 కోట్లతో 24 అంతస్తులలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రజలకే కాకుండా హైదరాబాద్‌కు పోకుండా అన్ని వైద్య సేవలు అందించేందుకు నిర్మాణం చేస్తుంటే దాన్ని హేళ చేస్తున్నారని అన్నారు. జైలు ఉరవతల ఉన్నా కూడా మంచిదేనని నేరస్తులు ఎక్కడున్నా గానీ ఉంటారని అదికూడా తెలువకుండా ఇంగీత జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న ఎంజీఎం పరిస్థితి ఏంటి గత తొమ్మిదేళ్లలో ఎంజిఎం పరిస్థితి ఏంటిదో చూద్దామని అన్నారు. మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను, కొత్తగా నిర్మించినటువంటి సెక్రటేరియట్‌ను బ్రహ్మాండంగా నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులో పాలకులు, పరిపాలన యంత్రాంగం ఉండాలనే దృష్టితో కట్టారని అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్నటువంటి పాఠశాలలను చూద్దామని ఇప్పుడున్నటువంటి పాఠశాలలను చూడడండి అని అన్నారు. ఈ రోజు వైద్య రంగాన్ని, విద్యారంగాన్ని బలోపేతం చేయాలనే దూరదృష్టితో అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ అనేక మౌళిక సదుపాయాలు కల్పిస్తూ ఎంతో మెరుగుపరచారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో పాఠశాలలను పట్టించుకున్నటువంటి పాపాన పోలేదన్నారు. గత తొమ్మిదేళ్ల పాలనలో దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. కేసిఆర్ కిట్టు ద్వారా ఆడబిడ్డ పుడితే రూ.13000, మగ శిశువు పుడితే 12000 ఇచాచరి, దేశంలో ఎక్కడా లేని విధంగా ఇచ్చారన్నారు. అన్ని జిల్లా కేంద్రాల్లో మెడికల్ కళాశాలలు, నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేశారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కేవలం నాలుగు మెడికల్ కళాశాలలు ఉంటే, ఇప్పుడు 33 జిల్లాల్లో 33 మెడికల్ కళాశాలలో తీసుకొచ్చిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో గుణాత్మకమైనటువంటి మార్పులు తీసుకొచ్చామని అన్నారు. ఎన్నిక సమయంలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేక, గత ప్రభుత్వం తప్పులు చేసిందని అసెంబ్లీ సాక్షిగా అసత్య ఆరోపణలు చేయడం విడ్డూరమని అన్నారు. మహిళలకు ప్రయాణం ఉచితంగా ఇస్తుండడాన్ని స్వాగతిస్తూనే మరొకవైపు పొట్టకూటి కోసం పనిచేస్తున్న ఆటో డ్రైవర్లను కూడా ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, సోదా కిరణ్, నాయకులు పులి రజినీకాంత్, సిద్దోజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యాశాఖ కార్యదర్శిని కలిసిన కేయూ వీసీ



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 20 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ నూతన ముఖ్య కార్యదర్శిగా నియమితులైన బుర్ర వెంకటేశం ఐఏఎస్‌ను కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరి యట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈసంద ర్భంగా వీసీ ఆచార్య రమేష్ యూని వర్శిటీకి సంబంధించిన వివిధ అంశాలను వివరించినట్లు తెలిపారు.

## వరంగల్ జిల్లా పురుషుల, మహిళల ఓపెన్ టు ఆల్ కబడ్డీ సెలక్షన్స్

ప్రభాతవార్త- సుబేదారి:

ఉమ్మడి వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మంగళవారం పురుషుల, మహిళా ఓపెన్స్ టూ ఆల్ కబడ్డీ సెలక్షన్స్ జవహర్లాల్ నెహ్రూ స్టేడియం హనుమకొండలో నిర్వహించారు. ఈ సెలక్షన్స్‌లో అత్యంత ప్రతిభ కలిగిన 48 మంది పురుషులు 24 మంది మహిళా క్రీడాకారులను ఎంపిక చేసి, నాలుగు పురుషుల జట్లు, రెండు మహిళా జట్లుగా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కబడ్డీ టీంలు త్వరలో జరగబోయే కబడ్డీ లీగ్‌లో (పురుషులు లీగ్ రాష్ట్ర స్థాయి చాంపియన్షిప్ పోటీలలో) టోర్నమెంట్‌లో పాల్గొంటారని వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు సోదా రామకృష్ణ, సెక్రటరీ మహమ్మద్ అబ్దుల్లాఖాన్ తెలిపారు. వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ బాధ్యులు సంబంధిత జోన్, మండల అధ్యక్ష కార్యదర్శులు, మహిళా పురుషుల క్రీడాకారులను సమయానికి స్టేడియంకు తీసుకురావాల్సిందిగా తెలిపారు. అలాగే అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు హాజరుకావాలని తెలిపారు.

## దైలమాలో గోడమీద పిల్లలు..! ఆహ్వానిస్తారా..? తిరస్కరిస్తారా..?

**బిఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్**

పరకాల- ప్రభాతవార్త:

ఇన్నాళ్లు పరకాల సెగ్మెంట్‌లో బిఆర్ఎస్ పార్టీలో కొనసాగిన నాయకులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. మరికొంత మంది కీలక పదవుల్లో కొనసాగిన నేతలు సైతం విరిగిపోయి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవాలని చూస్తున్నట్లు తెలిసింది. వారంతా గోడ మీద పిల్లుల్లాగా గెంతులేయడానికి సిద్ధంగా ఉన్నారని సమాచారం. అయితే కాంగ్రెస్ పార్టీ వారిని ఆహ్వానిస్తుందా లేక తిరస్కరిస్తుందా అనేది సందేహాస్పదం. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన క్యాడర్ అంత తొలుత టిడిపిలో చేరింది. సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ప్రకటించడంతో మాయల మరాఠీ మాటలతో బిఆర్ఎస్‌లో చేరారు. ఉద్యమ నేపథ్యంలో వచ్చిన తెలంగాణలో పరకాల ప్రాంత ప్రజలు ఎందరో బలయ్యారు. టిడిపి ప్రభుత్వంలో కొనసాగిన వారంతా నేడు బిఆర్ఎస్‌లో ఉన్న తాము తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల సందిగ్ధ పరిస్థితుల్లో ఉన్నాయి. 1985లో పుట్టిన కాంగ్రెస్ పార్టీ జీవనది లాంటిదని అంది అదరికి దహార్తి తీర్చుతోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జీగా దూస రాము

చొప్పదండి ప్రభాతవార్త:

అంతర్జాతీయ క్రిష్ణ శ్రీ చైతన్య సమితి అద్యక్షులు కళ్యాణం అప్పారావు, ఉపాధ్యాక్షులు నలుమాచు చంద్రశేఖర్‌లు అయోధ్య రామయ్య పున: ప్రతిష్ట కొరకు కోటి తలంబ్రాలు, దీపోత్సవం జరిగే కార్యక్రమానికి చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జీగా దూస రామును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కొరుకొండకు చెందిన క్రిష్ణ చైతన్య అద్వర్యంలో 13వ జ్ఞానయజ్ఞంలో బాగంగా గోటితో వొలిచే తలంబ్రాలు భద్రచలం, ఒంటిమిట్ట, అయోద్య రామయ్య ప్రాణ: ప్రతిష్ట, సీతారాముల కళ్యాణం కొరకు గోటితో వొలిచే కోటి తలంబ్రాలు 25 లక్షల దీపోత్సవం జరిగే దీక్ష జ్ఞానయజ్ఞంలో పాల్గోనుటకు భక్తులు ఇంటింటికి శ్రీరామనామం, చాలీసా పారాయణములు చేయాలని కోరారు. ఇట్టి నియమకాన్ని అభినందిస్తూ ఆలయ చైర్మెన్ గుర్రం హన్మంతరెడ్డి, దండె లింగన్న, డోలి రాజయ్య, కటకం మహేష్, విశ్వహిందు పరిషత్ అద్యక్షులు పడకంటి క్రిష్ణ, 4వ వార్డు కౌన్సిలర్ చేపూరి సత్యనారాయణ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

## ఓటర్ జాబితాలలో చేర్పులు, మార్పులపై అవగాహన

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం శాసనసభ నియోజకవర్గ స్థాయి మల్టీ ట్రైనర్స్ ఆధ్వర్యంలో నూతన ఓటర్ల నమోదు ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులపై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

## నేరాలు-దారుణాలు

## తమిళనాడు రోడ్డు ప్రమాదంలో మరోకరు మృతి

**కమలాపురంలో ఆగని మరణాలు**

**నేడు కమలాపురానికి రానున్న మృత దేహం**

**మంత్రి సీతక్క ఆర్ధిక సహాయం**



మంగపేట డిశంబర్20, ప్రభాతవార్త

కమలాపురంలో వరుస మరణాలతో అట్టుడుకుతుంది శబరిమల యాత్రకు వెళ్ళిన 5గురిలో గత నాలుగు రోజుల క్రితం తమిళనాడులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా జరుపుల రాము(26) తీవ్ర గాయాల పాలు కావడంతో ఆయన్ను మధురై రాజాజీ ప్రభుత్వ వైద్యశాలలో వైద్యం అందిస్తున్న సమయంలో బుధవారం ఉదయం 7గంటల సమయంలో రాము మృతి చెందాడు వైద్యులు అతన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆదివారం శబరిమల నుండి తిరుగు ప్రయాణంలో తమిళనాడుకు వచ్చిన క్రమంలో మధ్యాహ్న సమయంలో రోడ్డు ప్రక్కనే ఉన్న కల్వర్టును బలంగా ఢీ కొట్టడంతో 5గురులో ముగ్గురు అక్కడి కక్కడే మృతి చెందారు రాముకి రెండు కాళ్ళు ఒక చేయి విరిగింది ఒంటిపై తీవ్ర గాయాలు కావడంతో అతన్ని మధురై వైద్యశాలకు తరలించారు వైద్య పొందుతున్నాడు. రోడ్డు ప్రమాధం జరిగిన నాటి నుండి నాలుగు రోజులు స్రృహలో లేకుండా ఉన్నాడు వైద్యశాలలోనే మృత్యువుతో పోరాడి చివరకు బుధవారం ఉదయం మృతి చెందారు. అప్పటికే అక్కడికి చేరుకున్న కుటుంబ సభ్యులకు మృతదేహానిన అప్పగించినట్లు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం కమలాపురానికి బయలుదేరారు. ఈవిషయం తెలుసుకున్ని గ్రామీణాభివృద్ధి, మహిళా శిశుసంక్షేమ శాఖామంత్రి సీతక్క తక్షణ సహాయం క్రింద రూపాయలు 25వేలు కుటుంబ సభ్యులకు పంపినట్లు సమాచారం. రామును తీసుకు రావడానికి సహకరించాలని అక్కడి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడారని తెలిసింది. ఇప్పటికే మూడు మరణాలతో ఇంకా కుదుటపడని కమలాపురం మళ్ళీ రాము చనిపోయాడని తెలవడంతో గ్రాస్థులను కలసివేసింది. రాము మృతదేహం కోసం ఎదురు చూస్తున్నారు.

## ఆ స్వప్నం.. సాకారం కాలేదాయే..! మరుగున పడిన మినీ ట్యాంక్ బండ్ పనులు..!



పరకాల- ప్రభాతవార్త:

పరకాల పట్టణంలోని దామెర చెరువు మినీ ట్యాంక్ బండ్ పనులు మరుగున పడిపోయాయి. దామెర చెరువు ప్రాంతాన్ని పర్యాటకంగా రూపొందించాలన్న ఆ స్వప్నం సహకారం కాలేదు. కేవలం దామెర చెరువు కట్టపై నామమాత్రంగా మట్టి పోసి చేశారని పలువురు విమర్శిస్తున్నారు. మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం కోసం పరకాల దామెర చెరువు నుంచి రాజుపేట కాలనీ వరకు చెరువు శిఖరం నుంచి రోడ్డు నిర్మాణం చేశారు. ఈ క్రమంలో దోభి ఘాటును సైతం చేశారు. సుమారు 6.30 ఎకరాల భూమిని రజకులకు చేయించారు. అక్కడ దోభీ ఘాట్‌ల నిర్మాణం కూడా జరిగింది. బోరు వెయ్యని కారణంగా అది నిరుపయోగంగా మారింది. దీంతో ఆ దోభి ఘాట్ గుండానే రోడ్డు నిర్మాణం చేశారు. ఒకప్పుడు పరకాల నుంచి అంబాలకు వెళ్లే రహదారి వరకు దామెర చెరువు శిఖం ఉండేదని ఆ చెరువు నీటి సంఘం అధ్యక్షుడు గతంలో తెలిపారు. అయితే తనకు చెందిన పట్టా భూమి అంటూ కొందరు ఆక్రమించుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇన్ని ఆరోపణలు ఉన్న దామెర చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దామని బిఆర్ఎస్ పాకులు నమ్మించి మసి పూసి మారేడు కాయగా మార్చారని పలువురు ఆరోపిస్తున్నారు. మినీ ట్యాంక్ బండ్ అనే స్వప్నం సాకారం కావడానికి ప్రస్తుత పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపాలని పలువురు కోరుతున్నారు. అలాగే దోభి ఘాట్ నిర్మాణం కోసం పునపరిశీలన చేయాలని రజకులు కోరుతున్నారు. గత పాలకుల మోసపూరిత మాటల వలన అనేకులు నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాటి కాంగ్రెస్ పాలనను తిరిగి పునరుద్దరించే తరహాలో పరకాలను తీర్చిదిద్దాలని పలువురు కోరుతున్నారు.

# ఎల్కతుర్తి బస్టాండ్‌లో అసాంఘిక కార్యకలపాలు



ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో 1982 మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, సత్యనారాయణరావు రవాణా శాఖ మంత్రిగా పునరుద్ధరణ చేసి దాదాపు 15 ఎకరాల విస్తరణలో ఉన్న ఎల్కతుర్తి బస్టాండ్ విజయవాడ తర్వాత తెలుగు రాష్ట్రాలలో అతి పెద్ద బస్టాండ్‌గా పేరుగాంచిన ఎల్కతుర్తి బస్టాండ్ దాదాపు అప్పుడే రూ.25లక్షలతో అతి పెద్ద బస్టాండ్‌గా పేరు ఉన్న క్రమంలో నేడు ముళ్లపొదలతో, ముల్లకంచెలతో సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్న క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొంత రిపేర్ చేయించారు. బస్టాండ్‌లో ఓపెన్ ప్లేస్ ఉండడంతో రాత్రి వేళలలో ఎలాంటి తలుపులు, షెటర్లు లేనందున అలాగే బస్టాండ్ ముందు తుమ్మ చెట్టు ఉండటం వల్ల వారి కార్యక్రమాలకు అడ్డాగా ఏర్పాటు చేసుకొని హన్మకొండ హసన్‌పర్తి, హుస్నాబాద్ తదితర ప్రాంతాల నుండి రాత్రి వేళలో అసాంఘిక కార్యకలాపాలు మొదలు చేసి ఉదయం పూట వెళ్తున్నట్లు ప్రయాణికులు, ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ ఆవరణలో స్టాండింగ్ వెహికల్ స్టాండింగ్ ఉండడంవల్ల పబ్లిక్ ఉండేవారు. కానీ స్టాండింగ్ సౌకర్యం లేకపోవడం వల్ల అసాంఘిక కార్యకలాపాలకు అడ్డు లేకుండా పోయిందని ప్రజలు, ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ప్రయాణికులు దూర ప్రాంతాల నుండి వచ్చేవారు, పోయేవారు లైటింగ్ సిస్టం ఉండడం వల్ల కొంతమంది బస్టాండన ఆవరణలో నిద్రించడం, అలాంటి సంఘటనలో మొదలు అవుచున్నాయి. సంబంధిత అధికారులు ఇలాంటి సంఘటనాలు పునరావృతం కాకుండా చూడాలని ప్రయాణికులు అధికారులను కోరారు.

# ఆగని కబ్జా పర్వాలు

## -నిద్ర వస్తలో అధికారులు



హసన్ పర్తి ప్రభాతవార్త:

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 55వ డివిజన్ ఎల్లాపూర్‌లో కొంతమంది ప్రభుత్వ స్థలాలను ఏదేచ్ఛగా కబ్జా చేస్తూ, డివిజన్ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఎల్లాపూర్ శివారులో 1973లో ప్రభుత్వ స్థలంలో చేపల ఉత్పతి కేంద్రాన్ని అప్పటి మినిస్టర్ సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. అట్టి చాపల కేంద్రాన్ని అప్పటినుండి ఎల్లాపూర్ ప్రజలు వినియోగిం చుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ మధ్య కాలంలో కొంతమంది అట్టి స్థలము తమదైన అంటూ కబ్జా చేయుటకు ప్రయత్నించగా ఎల్లాపూర్ జేఏసీ అడ్డుకొని ఉన్నత అధికారులకు విషయాన్ని తెలియపరిచారు. అప్పుడు శాంతించిన కబ్జాదారులు తిరిగి మళ్లీ 246 బై ఒకటి సర్వే నెంబర్‌లో ఉన్న చేపల ఉత్పత్తి కేంద్రాన్ని చేయుటకు వచ్చిన మండల రాజయ్య అనే వ్యక్తిని అడ్డుకొని పంపించారు. పలుమూర్లు రెవెన్యూ సిబ్బం దికి, మున్సిపల్ అధికారులకు తెలియపరచిన ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం తెల్లాపూర్ గ్రామస్తులకు ఆగ్రహం కలిగిస్తుంది. ఇప్పటికైనా పట్టి స్థలాన్ని ప్రభుత్వ స్థలంగా నిర్ధారించి గ్రామానికి కేటాయించినట్లయితే కబ్జారాయుళ్ల నుంచి ముప్పుతప్పుతోందని జేఏసీ నాయకులు రేణిగుంట్ల దుర్గాప్రసాద్ అధికారులను కోరారు.

# నేటి హైదరాబాద్ సమావేశంపై కార్మికుల ఆసక్తి



పాలకుర్తి, ప్రభాతవార్త.

కేశోరాం కాంట్రాక్టు కార్మికుల డిమాండ్ల అమలుకు సంబంధించి హైదరాబాద్‌లో గురువారం సమావేశం జరుగనుంది. మంగళవారం తమ న్యాయమైన డిమాండ్లు అమలుకు నోచుకోవడం లేదని కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడైన సూర సమ్మయ్య కార్మికులతో కలిసి కంపెనీ ముందు నిరసనకు దిగారు. సుదీర్ఘ కాలంగా తమ డిమాండ్ల విషయంలో యాజమాన్యంతో చర్చలు జరుగుతున్నాయని, అవి కొలిక్కి రాకపోవడంతో నిరసనకు దిగాల్సి వచ్చిందని ఈసందర్భంగా కార్మికులను ఉద్దేశించి అన్నారు. సుదీర్ఘ నిరసన అనంతరం యాజమాన్యం, కార్మిక సంఘం మధ్య ఒక ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పం దంలో భాగంగానే గురువారం హైదరా బాద్‌లో చర్చలు జరు గనున్నాయి. చర్చల్లో పాల్గొనేందుకు సూర సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి కాల్వ అం జయ్య, ఇతర యూని యన్ క్రియాశీలక నాయకులు హైదరా బాద్‌కు పయనం అయ్యారు. హైదరాబాద్ లో గురువారం జరుగనున్న చర్చల పైన బుధవారం అంతా కర్మాగారంలో చర్చనీ యాంశం అయ్యింది. ఈ సమావేశం ఫలప్రదం అవుతుందని కార్మికులు ఆసక్తితో ఉన్నారు. యూనియన్ కాలప రిమితి ముగిసినందున సూర సమ్మయ్య కూడా ఈ సమావేశంలో తమ డిమాండ్ల అమలును గట్టిగా ప్రస్తావించను న్నట్లు పేర్కొన్నారు. 90 మందికి బేసిక్‌లతోపాటు ఇతర డిమాండ్లు తాము యాజమాన్యం ముందు ఉంచామని, ఇవే డిమాం డ్లను బుధవారం జరుగనున్న సమావేశంలో యాజమాన్యం ముందు ఉంచడం జరుగుతుందని సూర సమ్మయ్య బుధవారం ప్రభాతవార్తతో పేర్కొ న్నారు. తాము ఎన్నికల సందర్భంగా కార్మికులకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలను టువంటి కృతనిశ్చయంతో ఉన్నామని, ఆ దిశలోనే తాము పయనిస్తామని, ఏ కోశాన కూడా రాజీపడే ప్రసక్తే లేదని సూర సమ్మయ్య పేర్కొన్నారు. యాజమాన్యం పూర్తి స్థాయిలో సహకరిస్తుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

### సమావేశంపైననే ఎన్నికల భవిష్యత్...

గురువారం హైదరాబాద్‌లో జరుగనున్న కాంట్రాక్ట్ కార్మికుల డిమాండ్ల అమలు సమీక్ష సమావేశంపైననే తదుపరి ఎన్నికల నిర్వహణ భవిష్యత్ ఆధారపడి ఉంది. యూనియన్ కాలపరిమితి ముగిసినందున ఎన్నికలు నిర్వహించాలని కొన్ని కార్మిక సంఘాలు ఇప్పటికే కర్మాగారంలో తమ వాధనలను వినిపిస్తున్నారు. అటు యాజమాన్యంను కలిసి ఎన్నికల నిర్వహణకు సహకరించాలంటూ వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. అంతేగాకుండా ఎన్నికలపైన కార్మికుల అభిప్రాయాన్ని కూడా తెలుసుకునే పనిలో ఉన్నారు. దీనికి తోడు కార్మిక శాఖ ఉన్నతాధికారులను, పోలీసు అధికారులను కూడా కలిసి యూనియన్ కాలపరిమతి ముగిసి మూడు నెలలు గడుస్తున్నందున తక్షణం ఎన్నికల నిర్వహణకు సహకరించాలని వారు వినతి పత్రాలను ఇవ్వడం జరిగింది. గత సాధారణ ఎన్నికలకు ముందే ఎన్నికలు జరగాల్సి నప్పటికీ డిమాండ్లు పరిష్కారం కాకపోవడంతో ప్రస్తుత యూనియన్‌కు కొంత సమయం ఇవ్వడం జరిగిందని, నేడు హైదరాబాద్‌లో జరిగే ఈ సమావేశం ఫలితాన్ని అనుసరించి తమ తదుపరి కార్యాచరణ ఉంటుందని ప్రతిపక్ష కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. అర్హులైన కార్మికులు కూడా హైదరాబాద్‌లో జరిగే సమావేశంపైననే ఆసక్తి కనబరుస్తున్నారు. కర్మాగారంలో ఈ అంశం బుధవారం చర్చనీయాంశంగా మారింది. ఏది ఏమైనా గానీ అటు యూనియన్ నాయకులకు, ఇటు ఎన్నికల నిర్వహణ ావేశం కొలమానంగా మారింది.

# సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహన సదస్సు

## -ఎస్ఐ సీమా ఫర్వీన్



కమలాపూర్, ప్రభాత వార్త:

యువత మేల్కోని డ్రగ్స్ రహిత సమాజ ఏర్పాటుకు కృషి చేయాలని కమలాపూర్ మండలం ఎస్ఐ సీమా ఫర్వీన్ పేర్కొన్నారు. కమలాపూర్ మండలం అంబాల గ్రామ జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల యందు విద్యార్థులకు సైబర్ నేరాలు, మారకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత గంజాయి, కొకైన్, హెరయిన్ తదితర మత్తు పదార్థాలకు బానిసై జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు , యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. టెక్నాలజీని వాడుకుని నేరగాళ్ళు డబ్బులు దోచుకుంటున్నారని అన్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇతర యాప్ లు, లింకులు, ఈ మెయిల్స్‌తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఫోన్‌లు ఓటిపి, ఓఎల్‌ఎక్స్, పేటిఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మేసేజ్ లకు స్పందించకూడదని అన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నంబర్ కు డయల్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు నీటి తోట్టిలో పడి బాలిక మృతి



ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండలంలోని గోపాల్పూర్ గ్రామానికి చెందిన మంజునాథ్ దీక్షిత దంపతులకు ఏడాది సంవత్సరం ఉన్న బాలిక లియాన్సి ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం బాలిక ఆడుకుంటూ తల్లికి పిడిశరాగా తల్లి దగ్గరకు రాగ ఎవరికి కనిపించక ప్రమాదవశాత్తు నీటిగుంటలో పడి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్య భర్తలకు ఒకే కూతురు ఉండడం వలన బాలిక మృతదేహాన్ని చూసి తండోపతండాలుగా వచ్చి గ్రామస్తులు శోకసముద్రంలో మునిగారు.

# బాధిత కుటుంబానికి స్నేహితుల చేయూత

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ కొండ బాలకృష్ణ గౌడ్ గుండెపోటుతో పది రోజుల క్రితం మరణించగా, బాధిత కుటుంబానికి 1991-92 పదవ తరగతి విద్యార్థులు స్నేహితుడి కుటుంబానికి బుధవారం 35వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటారు. భవిష్యత్‌లో ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తన చిన్న నాటి మిత్రులు లింగంపల్లి లక్ష్మిరాజం, ఇందూరి మధు, దురిశెట్టి ప్రేమ్‌చారి , గజవాడ శ్రీనివాస్, దుమ్మ అంజయ్య, నలుమాస రవీందర్ రెడ్డి, నేతికుంట సత్తయ్య, దారం కిషన్ రెడ్డి, మెంగని బాల్‌రాజు, సనుగుల మురళీ, మునిగంటి లక్ష్మిపతి, మారుపాక తిరుపతి, చంద్రు నాయక్, చిలుక రాజు తదితరులున్నారు.

# కొత్త ప్రభుత్వంపై కోటి ఆశలతో ఆర్టీసీ కార్మికులు

**ప్రభాతవార్త-బాలసముద్రం:** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 9 సంవత్సరాలు ఆర్టీసీ కార్మికులు అనేక కష్టాలు పడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్కసారి పేస్కేల్ జరిగింది. ఆ తరువాత ఇంతవరకు అనగా 2017, 2021 పీఆర్సీలు జరగవలసి ఉండగా ఇంతరవకు జరగలేదు. అంతేకాక తొమ్మిది సంవత్సరాల క్రితం జరిగిన పీఆర్సీకి సంబంధించిన 50 శాతం బాండ్ పైసలు కూడా కార్మికులకు ఇంతవరకు అందలేదు. మరో పక్క సిసిఎస్, పిఎఫ్‌లలో కార్మికులు జమ చేసిన వందలాది కోట్ల రూపాయలను గత ప్రభుత్వం వాడుకుంది. అత్యవసర సమయాల్లో కార్మికులకు అవసరమైనప్పుడు లోన్లు పెట్టుకోకుండా ఒక్క రూపాయి కూడా వారి అవసరాలకు అందలేదు. ఒక్క పక్క పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి జీతాలు లేకపోవడంతో ఆర్టీసి కార్మికులు అప్పుల పాలై అప్పులు తీర్చలేక తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ వస్తే తమ కష్టాలు తీరుతాయని ఎంతో ఆశతో కార్మికులు ఉన్నారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసి కార్మికుల పాత్ర ఎప్పటికీ మరువలేనిది ఉద్యమ సమయంలో తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడి బస్సులను అక్కడే నిలిపివేసి సుమారు 27 రోజులు సకల జనుల సమ్మెలో పాల్గొన్నారు. వారి సమ్మెతో యావత్ తెలంగాణ స్థంబించింది. తెలంగాణ ఉద్యమంలో అనేక మంది కార్మికులు జైళ్ల పాలై అనేక కేసులలో కోర్టు చుట్టూ తిరిగారు. తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసి కార్మికుల పాత్ర తెలంగాణ చరిత్రలో మరువ లేనిది, కానీ తెలంగాణ వచ్చినంక వారి ఆశలు అడియాశలయ్యాయి. గత్యంతరం లేని పరిస్థితిలో 2019లో 55 రోజులు సమ్మె కారణంగా టిఆర్ఎస్ ప్రభుత్వం నియంతృత్వంతో పోలీస్ యంత్రాంగం ద్వారా కార్మికులకు ఉక్కు పాదం మోపి వేలాది కార్మికులపై కేసులు పెట్టింది. ప్రభుత్వం నిర్బంధకాండ కారణంగా సుమారు 38 మంది కార్మికులు చనిపోయారు. చివరకు మునుగోడు ఉప ఎన్నికల్లో ఆర్టీసి కార్మికుల ఓట్లు వేయించుకొని ఎన్నికల్లో గెలిచిన తర్వాత మొండి చెయ్యి చూపించింది. అంతేకాక



ఆర్టీసిని ప్రభుత్వంలో వీలీనం పేరుతో ఎన్నికల ముందు మరోసారి మోసం చేసింది. టిఆర్ఎస్ ప్రభుత్వం వైఖరికి నిరసనగా కార్మిక సంఘాలన్నీ ఏకమై కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపాయి. ప్రధాన సంఘాలైన అశ్వద్ధామరెడ్డి నాయకత్వంలోని తెలంగాణ మజ్దూర్ యూనియన్, ఎంప్లాయిస్ యూనియన్, తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ తదితర అనేక సంఘాలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపాయి. కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి రావడంతో ఆర్టీసి కార్మికులు సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆర్టీసి కార్మికులకు చేసిన వాగ్ధానం వెంటనే అమలు చేయాలని కోటి ఆశలతో ఆర్టీసి కార్మికులు ఎదురుచూస్తున్నారు.

## ఘనంగా రామానుజన్ జయంతి వేడుకలు



**పరకాల, డిసెంబర్ 20, ప్రభాతవార్త**

పరకాల పట్టణంలో అవోపా ఆధ్వర్యంలో గణితశాస్త్రవేత్త శ్రీశ్రీని వాస రామా నుజన్ జయంతి పురస్క రించుకొని వేడుకలు ఘనంగా నిర్వహి ంచడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రములో ఎటువంటి శిక్షణ లేకపోయినను స్వయం కృషితో ఎన్నో పరిశోశనలు చేసి ప్రపంచ శాస్త్రవేత్తల ప్రశంసలను పొందినట్లు తెలిపారు. ఆయ ప్రతిపాధించిన ఎన్నో పరిశోధనలు ఎంతో విభిన్నంగా ఉండేవని అప్పటి వరకు ఎవరు పరిచయం చేయని నూతన అంశాలు గణితంలో ప్రవేశపెట్టడం ద్వారా భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని తెలిపారు. రామానుజన్ భారతదేశానికి చెందిన శాస్త్రవేత్త కావడం మనమందరికీ గర్వకారణం ఆయనని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులందరు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శారద విద్యాలయం ప్రధానోపాధ్యాయుడు మార్క సత్య నారాయణగౌడ్, మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ టేబుల్ టెన్నిస్ జట్టు ఎంపిక



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 20 ప్రభాతవార్త :** కాకతీయ యూనివర్శిటీలో వివిధ కాలేజీల నుంచి వచ్చిన విద్యార్థులలో టేబుల్ టెన్నిస్ జట్టును ఎంపికచేసినట్లు క్రీడా కార్యదర్శి ఆచార్య పి. శ్రీనివాస రావు తెలిపారు. వీరు అమిత్ యూనివర్శిటీ చెన్నైలో జరిగే పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

## ప్రజా పోరాటాల ద్వారా పాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలి

**- యంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్‌ఓంకార్**




**ప్రభాతవార్త- బాలసముద్ర:** దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థను నిర్వీర్యం చేసిన రాచరిక మనువాధ వ్యవస్థను తీసుకురావాలని బిజెపి తహతహలాడుతూ యావత్ ప్రజాస్వామిక స్వతంత్ర్య వ్యవస్థను దెబ్బకొట్టుతున్న తీరే పార్లమెంట్‌లో 141 మంది పార్లమెంటు సభ్యులు బహిష్కరణ అని పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను విధ్వంసం చేస్తున్న బిజెపిని దాని బలపరుస్తున్న పార్టీలను రానున్న ఎన్నికల్లో ఓడించాలని యంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి కమ్యూనిస్టు కోఆర్డినేటర్ కమిటీ(సిసిసి) జాతీయ కన్వీనర్ మద్దికాయల అశోక్‌ఓంకార్ పిలుపునిచ్చారు. డిసెంబర్ 18 నుంచి 20 వరకు చెన్నైలో జరిగిన యంసిపిఐ(యు) ఆర్‌యంసిపిఐల కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ మూడు రోజుల కేంద్ర కమిటీ సమావేశంలో గంగాధరన్, ఈ జార్జ్‌ల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి 15 రాష్ట్రాల నుంచి 55 మంది కేంద్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో చేసిన నిర్ణయాలను అశోక్‌ఓంకార్ వివరిస్తూ రోజు రోజుకు దేశ రాజ్యాంగంను రద్దు చేసి దేశంలో మనువాద రాజ్యంగంను తీసుకువచ్చి కార్పొరేట్ సంపన్న వర్గాలకు దేశ సంపదను అప్పనంగా దోచి పెట్టుటకు నియంతృత్వ చట్టాలను రూపొందించి ప్రజాస్వామిక గొంతులను నిరార్ధిక్షిణ్యంగా అణిచివేస్తున్న బిజెపి దాని వెనకాల ఉండి ఆడిస్తున్న ఆర్‌యస్‌యస్ భారత రాజ్యాంగను కాల్చడమే కాకుండా దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రధాన భూమి కోషించిన మహాత్మగాంధీని హత్యచేసిన నాదురాం గాడ్సేను పూజిస్తూ దేశ స్వాతంత్ర్యం ఉద్యమంలో ఎలాంటి పాత్ర లేని శక్తులు ఈ రోజు అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకంగా ప్రజల్లో మూడ విశ్వాసంను పాదు గొలపుతూ ఆశాస్త్రీయమైన చట్టాలు రూపొందిస్తున్న కేంద్ర ప్రభుత్వం నిరంకుశ విధానాలను ఎండగడుతూ గాంధీ వర్ధంతి అయిన జనవరి 30వ తేదిన పెద్ద ఎత్తున ప్రజాచైతన్య సభలు జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి సిసిసి కన్వీనర్ మంగత్‌రాంపాస్లా, పొలీట్బ్యూరో సభ్యులు గాదగోని రవి, మల్లెల ఉపేందర్‌రెడ్డి, కాటం నాగభూషణం, అనుభవ్, దాస్, శాస్త్రీ, కుమార్, మహేందర్, నేహా, చంద్రమోహన్, ప్రసాద్, ఈజార్జ్ తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ శిబిరానికి కేయూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఎంపిక




**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 20 ప్రభాతవార్త :** ఈనెల 23నుంచి జనవరి 1వ తేదీ వరకు హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో జరుగు జాతీయ సాహస శిబిరంలో కేయూ జాతీయ సేవాపథకం వాలంటీర్‌లు యూనివర్శిటీ ఆర్ట్స్ కాలేజీ నుంచి టి. విఘ్నేష్, హన్మకొండ కిట్స్ కళాశ్శాల నుంచి ఎస్. సాయిరాం, ఎ. కావేరి, మణుగూరు టీటీడబ్ల్యుఆర్‌డీసీ నుంచి వి. జంపన్న, రంగశాయి పేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నుంచి బి. హరినివాస్, విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల(కో ఎడ్యుకేషన్) నుంచి ఎస్. లక్ష్మీనారాయణ, విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్ కళాశాల నుంచి టి. అంజలిదేవి, ఎస్. శివాని, హన్మకొండ పింగళి మహిళా కళాశాలనుంచి డి. లక్ష్మీప్రసన్న, మంచిర్యాల వివేక వర్ధిని డిగ్రీ కాలేజీ నుంచి టి. స్రవంతి ఉన్నారని, వీరికి కాంటింజెంట్ లీడర్‌గా షరీన్ బేగం ఉంటారని విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. వీరిని వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి. శ్రీనివాసరావు అభినందించారు.

## సెలవులు రద్దుచేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన

**– వీసీ రిజిస్ట్రార్‌లను సస్పెండ్ చేయాలని డిమాండ్**



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 20 ప్రభాతవార్త :** ఎస్ఎఫ్ఐ కేయూ కమిటీ ఆధ్వర్యం లో యూనివర్శిటీలో అర్ధాంతరంగా ప్రకటించిన సెలవులను రద్దేచేయాలని బుధవారం అడ్మినిస్ట్రేటీవ్ బిల్డింగ్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కేయూ కార్యదర్శి హతిరాం పాల్గొని మాట్లాడుతూ కాకతీయ యూనివర్శిటీ వీసీ రమేష్, రిజిస్ట్రార్ శ్రీనివాస్‌లు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. యూనివర్శిటీలో ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ సెమినార్ ఉన్నందున హాస్టల్ విద్యార్థులకు ఈనెల 23నుంచి సెలవులు ప్రకటిం చారని, హాస్టల్ గదులను సెమినార్‌కు వచ్చే అతిథులకు కేటాయించారని, దీనివల్ల విద్యార్థులకు నష్టం జరుగుతుందని అన్నారు. వెంటనే సెలవులు రద్దుచేసి సెమినార్‌కు వచ్చే అతిథులకు ప్రత్యామ్నాయం ఆలోచించాలని కోరారు. విద్యార్థుల పట్ల వీసి, రిజిస్ట్రార్‌లు నిరంకుశంగా వ్యవహరి స్తున్నారని మండిపడ్డారు. వెంటనే వీసీ, రిజిస్ట్రార్‌లను సస్పెండ్ చేయా లని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కేయూ కమిటీ సహాయ కార్యదర్శి స్టాలిన్, ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ వాలీబాల్ జట్టు ఎంపిక



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 20 ప్రభాతవార్త :** కేయూ పరిధిలోని వివిధ కళాశాల నుంచి వచ్చిన విద్యార్థుల నుంచి సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ వాలీబాల్ జట్టును ఎంపికచేసినట్లు క్రీడా కార్యదర్శి ఆచార్య పి. శ్రీనివాసరావు తెలిపారు. యూనివర్శిటీ బెల్గావ్ కర్ణాటకలో జరిగే వాలీబాల్ పోటీలో వీరు పాల్గొంటారని తెలిపారు.

# గెలిచినా... ఓడినా... మార్పు చెందే వ్యక్తిని కాను

**- వచ్చే ఎన్నికల్లో ప్రణాళికతో ముందడుగు వేస్తాం..**

**-మాజీ మంత్రి ఈటల రాజేందర్**



కమలాపూర్, ప్రభాత వార్త:

హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి నా హయంలోనే జరిగిందని, నేను గెలిచినా... ఓడినా... మార్పు చెందే వ్యక్తిని కాదని మాజీ మంత్రి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. కమలాపూర్ మండల కేంద్రంలోని కమ్యూనిటి హాల్ లో మాజీ మంత్రి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీల మధ్య ఘర్షణలు సహజమే. అధికార, విపక్షాల మధ్య ఘర్షణలు మామూలే. వీటికి అనేక కారణాలు ఉంటాయి అని అన్నారు. ఈ నియోజకవర్గంపై పగబట్టారు గత ముఖ్యమంత్రి కేసీఆర్ అని, గత ఎమ్మెల్యే ఎన్నికలలో ఓడిపోయిన వ్యక్తికి అధికారమిచ్చి మనపై కక్ష తీర్చుకున్నారని అన్నారు. ఈటలకు ఎలాంటి పేరు రాకూడదని నిర్ణయించుకున్నారని, కేసీఆర్ ఓడగొట్టే దమ్ము ఉన్న ఈటలను ఈ నియోజకవర్గంలో లేకుండా చేయాలనే దురుద్దేశంతోనే కేసీఆర్ ఉన్నారని విమర్శించారు. బిజెపిలో చేరిన తర్వాత కేవలం హుజురాబాద్‌లోనే కాదు, తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని నిర్ణయించుకుని జరిగిన ఎన్నికలలో ప్రచారం చేశామని, పార్టీని గుర్తించి, గౌరవించి ఇచ్చిన బాధ్యతలను స్వీకరించానని అన్నారు. నాలాంటి నాయకులను, ఉద్యమకారులను ఎంతగానో అవమానించారని, ప్రతి పక్షాలకు చెందిన నాయకులను, ఉద్యమకారులను ప్రత్యేక తెలంగాణలో ముందుకు రాకుండా కేసీఆర్ చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గత నాలుగైదు నెలల ముందు కూడా ఇంత ప్రభావం చూపలేదని, కాంగ్రెస్ పార్టీ లిక్కర్ స్కామ్ పై చేసిన విషప్రచారం కారణంగా బిఆర్ఎస్ పార్టీకి, బిజెపికి దగ్గర సంబంధం ఉందని ప్రజలు నమ్మరని, ఇప్పుడు మన కర్తవ్యం ఒక్కటే, నేను గజ్వేల్‌లో కూడా పోటీ చేసింది బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటి కాదని చెప్పేందుకే అని, ప్రజలు కేసీఆర్ ను ఓడించాలనే ఉద్దేశ్యంతో ఉన్నారు కాబట్టి వారికి సపోర్ట్ చేయాలని అక్కడ కూడా పోటీ చేశానని తెలిపారు. ధీరుడు కొట్లాడతాడు కానీ, కన్నీళ్ళు పెట్టుకోడని నేను గతంలోనే చెప్పాను, సొమ్మెవరిదైనా, సోకు ప్రజలకే ఉండాలని, అలాగే ఎవరు అభివృద్ధి పనులు చేసినా స్వాగతిస్తున్నామని అన్నారు. ఇప్పుడు గెలిచిన ఎమ్మెల్యే వ్యక్తి ప్రలోభాలకు గురి చేసి చస్తాను అని బెదిరించి, కన్నీళ్ళు పెట్టి, కాళ్ళు మొక్కిన వ్యక్తికి ప్రజలు లొంగిపోయారని అన్నారు. సోషల్ మీడియాలో చిల్లరగాళ్ళు పెట్టే కామెంట్లకు మనం స్పందించాల్సిన అవసరం లేదని, ముఖ్య నాయకులతో చర్చించి, పార్లమెంట్ ఎన్నికలలో ప్రణాళికలతో ముందుడుగు వేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్, నేరెళ్ళ ఎంపిటిసి కొండం శ్రీనివాస్, కమలాపూర్ మండల ఇంచార్జీ 66వ కార్పొరేటర్ గురుమూర్తి, బిజెపి శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాగేశ్వరీలో "ప్రెషర్స్" సంబరాలు

తిమ్మాపూర్ ప్రభాతవార్త:




మండలంలోని రామకృష్ణకాలనీలో గలవాగేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో యం.సీ.ఏ సీనీయర్ విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆల్‌గోరిజా-2కె23 పేరుతో స్వాగతోత్సవ కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల జనరల్ సెక్రేటరీ డాక్టర్ జి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక కారణంగా ప్రపంచం ఒక చిన్న గ్రామంగా మారిందని,విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకునే మార్గం సుగమం అయిందని విద్యార్థులు కృత్రిమమేథస్సు మెషిన్ లర్నింగ్ వంటి అనేక అంశాలలో నైపుణ్యాలను పెంచుకొని అత్యున్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చేసిన డ్యాన్స్‌లు,నృత్యాలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రకాశ్ రెడ్డి,వినోద్,ప్రిన్సిపాల్ సీ.హేచ్ శ్రీనివాస్,వి.బాపూజీ అద్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నామకరణానికి హాజరైన ప్రభుత్వ విప్ అడ్లూరి సతీమణి

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని వెంగళాయిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, సింగల్‌విండో డైరెక్టర్ తోట మల్లేశం మనువారలు నామకరణానికి ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్‌కుమార్ సతీమణి కాంతకుమారి హాజరై పాపను అశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్, తడగొండ రాజు, ఎంపిటీసీ సభ్యులు కడారి సుప్రియ తిరుపతి, నాయకులు ఆకుల విష్ణు, పూసాల తిరుపతి, సతీష్‌రెడ్డి, కిషన్, మల్యాల ఎల్లయ్య, తిరుపతి రెడ్డి, నాంపెల్లి లక్ష్మీరాజం తదితరులు ఉన్నారు.

### నంచర్ల గ్రామ సర్పంచ్‌కు పరామర్శ

మండలంలోని నంచర్ల గ్రామ సర్పంచ్ గోలి మహేంధర్ రెడ్డి గత కొన్ని రోజుల క్రితం తలకు సర్జరీ చేసుకొని ఇంటి వద్ద ఉన్న సర్పంచ్‌ను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్‌కుమార్ సతీమణి కాంతకుమారి పరామర్శించారు.

## రెండు గ్రామాలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని పెగడపల్లి, నామాపూర్ గ్రామాలలో బుధవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రను అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆమలు చేస్తున్న సంక్షేమ ఫథకాలను ఆయా శాఖల అధికారులు ప్రజలకు అవగహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో ఎంపిడివో పుల్లయ్య మాట్లాడుతూ భారతదేశాన్ని 2047 సంవత్సరానికి అభివృద్ధి, స్వావలంబన చెందిన దేశంగా మార్చాలనే కేంద్ర ప్రభుత్వం స్వీకారం చుట్టిందన్నారు. వలసవాద జాడలను లేకుండా చేయటం, మన వారసత్వాన్ని పండుగలాగా జరుపుకోవాలని, భారత పౌరులుగా ప్రతి అధికారి, ప్రజా ప్రతినిధులు విధులను బాధ్యతతో నిర్వహిం చాలన్నారు. బిజెపి మండల అధ్యక్షులు గంగుల కొమురెల్లి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోడి నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో అద్భుత ప్రగతిని సాధిస్తుందని అన్నా రు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను క్షేత్రస్థాయిలో ప్రతి పౌరుడు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు మేరుగు శ్రీనివాస్, ఇనుగండ్ల కురుణాకర్ రెడ్డి, కార్యదర్శులు ప్రవీణ్, చిర్ర తిరుపతి, బిజెపి నాయకులు పల్లె మోహన్ రెడ్డి, సంకిటి రవీంధర్ రెడ్డి, చింతకింది కిషోర్ కూమార్, తడగొండ అంజన్న, అనీల్ తదితరులు ఉన్నారు.

# ములుగు వార్త

## జిల్లా మత్స్య పారిశ్రామిక సహకారం సంఘం

**అడహాక్ కమిటీ ప్రమోటర్‌గా పులుగుజ్జు వెంకన్న**





ములుగు, డిసెంబర్ 20, ప్రభాతవార్త :

ములుగు జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అడహాక్ కమిటీ ఎన్నిక బుధవారం జిల్లా ఫిషరీస్ శ్రీపతి ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో జరిగింది. చీఫ్ ప్రమోటర్ గా పులుగుజ్జు వెంకన్న అధ్యక్షులుగా మత్స్య పారి శ్రామిక సహకార సంఘం చల్వాయి ఎన్నికైనారు. కార్యవర్గ సభ్యులుగా సాద శంకర్ లక్ష్మీదేవిపేట మత్స్య పారిశ్రామిక సహకారం సంఘం అధ్యక్షులు, కర్ల శ్రీను అధ్యక్షులు ఫిషింగ్ లైసెన్సు దారుల మార్కెటింగ్ సొసైటీ ఏటూరునాగారం, ఎలా శ్రీకాంత్ అధ్యక్షులు మత్స్య పారిశ్రామిక సహకారం సంఘం బయ్యక్కపేట, దండబోయిన రఘు అధ్యక్షులు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జాకారం, గోల్కొండ రవి అధ్యక్షులు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, మాటూరి నాగేంద్ర బాబు, పిషింగ్ లైసెన్సుదారుల మార్కెటింగ్ సంఘం మంగపేట, మేకల సాంబశివ రావు అధ్యక్షులు ఫిషింగ్ లైసెన్సు దారుల మార్కెటింగ్ సంఘం వెంకటాపురం, తీగల వీరన్న అధ్యక్షులు మత్స్య సహకార సంఘం అడవిరంగాపూర్, అలువాల ఐలయ్య అధ్యక్షులు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వెంకటాపూర్, డోల కళావతి అధ్యక్షురాలు మహిళా మత్స్య పారిశ్రామిక సహకారం సంఘం ములుగులు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి సర్ధార్ సింగ్, చంద్రశేఖర్, సీనియర్ ఇన్స్‌పెక్టర్ రమేష్, ఎఫ్ఎఫ్ఓ మత్స్యశాఖ సిబ్బంది మౌనిక, నిహారిక, భూక్య కృష్ణ పాల్గొన్నారు

## తెలంగాణలో విజృంభిస్తున్న కరోనా పాజిటివ్ కేసులు

**-కొత్త వేరియంట్ పై అప్రమత్తంగా ఉండాలి**

**-మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు**

కమలాపూర్, ప్రభాత వార్త:

తప్పిపోయింది అనుకున్న కరోనా ముప్పు... రూపం మార్చుకుని మళ్ళీ వచ్చేసింది. కరోనా జేఎన్ - 4 వేరియంట్ విజృంభిస్తుంది. రెండు రోజులుగా కొత్త వేరియంట్ తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. ఏకంగా మళ్ళీ కరోనా మరణాలను పరిచయం చేస్తోంది కనుక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమలాపూర్ మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు కోరారు. ఇతర దేశాలలో కరోనా మహమ్మరి మళ్ళీ విజృంభిస్తుందని మన దేశంలో కూడా ఢీల్లీ, ఉత్తరప్రదేశ్, కేరళ వంటి రాష్ట్రాలలో కరోనా కేసులు పెరుగుతున్నాయని వారు అన్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం కూడా అప్రమత్తమైందని తెలిపారు. దేశంలో కోవిడ్ కేసుల సంఖ్య మళ్ళీ పెరుగుతుందని, ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా కరోనా కొత్త వేరియంట్ బారిన పడి ఆరుగురు మృతి చెందారని అన్నారు. ఈ తాజా పరిణామాలు ప్రజలను మళ్ళీ భయబ్రాంతులకు గురిచేస్తున్నాయని, కరోనా కేసుల పెరుగుదల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమై రాష్ట్రాలకు కీలక సూచనలు జారీ చేసిందన్నారు. ఈ వేరియంట్ లో జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి లక్షణాలు ఉంటాయి. కొంతమందిలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తునున్నట్లు వారు తెలిపారు. ఏమైనా కరోనా లక్షణాలుగా కనిపిస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ని సంప్రదించాలని కోరారు.

# పేదలకు వైద్యం అందించడమే అప్పయ్య లక్ష్యం

**-వాగులు దాటి వైద్యం చేయడం..**
**అడవుల్లో కాలినడకన వెల్లడం**

**మేడారం, ప్రభాతవార్త :**
ఏజెన్సీలోని పేదలకు వైద్యం అందించడంలో అందవేసిన చెయ్యిగా మెదలడం అప్పయ్య వైద్యుడి లక్ష్యంగా సేవలందిస్తున్నారు. ములుగు జిల్లాలోని ఏజెన్సీ అటవీ గ్రామాలు రోడ్డుకు దూరంగా ఉన్నాయి. రోడ్డు సౌకర్యం లేని గ్రామాలలో ప్రజలకు, పిల్లలకు మగవాళ్ళకు వ్యాధులు ప్రబలినట్లు తెలిస్తే రెక్కలు కట్టుకుని అక్కడ వాల్తుంటారు. మొండ్యాలతోగు, జలగలంఛ, బయ్యక్కపేటలోని గూడెం వాసులు నీలాలతోగు వెళ్ళాలంటే వాగు దాటి పోవాల్సి ఉంటుంది. మూడు కిలోమీటర్లు అడవిలో కాలి నడకన వెళ్ళాల్సి ఉంటుంది. ఇక్కడికి వెళ్లి కూడా గతంలో వైద్యం అందించి గొత్తికోయల ప్రాణాలు కాపాడారు. ఇదే మండలంలోని బంధాల గ్రామంలో ఇద్దరికి ప్రాణాపాయంలో ఉండే వరంగల్, ములుగు ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం అందించారు. వర్షాకాలం అయితే ఇబ్బందులు పడుతూ వాగులు పొంగి ప్రవహిస్తే ఇద్దరు వైద్యులు సిబ్బందితో కలిసి కాలినడకన అడవిలో నడిచేది.

కుండ పోత వర్షం కురిసి తగ్గిపోయింది. వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. పోచాపురం గురుకుల పాఠశాల చుట్టూ వరద చేరింది. ఆ గురుకుల పాఠశాలలో చదువుతున్న 70 మంది బాలికలు ప్రాణాపాయంలో ఉండి కేకలు వేస్తున్నారు. ఈ విషయాన్ని గుట్టపైకి ఎక్కిన యువకుడు ఫోన్ ద్వారా అప్పయ్య డాక్టర్‌కు సమాచారం తెలిపాడు. ములుగు ఎస్పీ గౌస్‌ఆలం, జిల్లా వైద్యులు అలెం అప్పయ్య సిబ్బందితో కలిసి వాగు వద్దకు చేరారు. వాగు ఉధృతంగా ప్రవహిస్తుండగా వైద్యం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ధైర్యం చేసి వాగులో ఈదుకుంటూ గురుకులాన్ని చేరుకున్నారు. పోలీసు అధికారులు అప్పయ్యవైద్యుడు తహసిల్దార్, ఇద్దరు డీటీలు ఆ పిల్లలను వాగు వద్దకు తీసుకుని వచ్చారు. వాగు ప్రవాహం అలాగే కొనసాగుతుంది. విద్యార్థులను వాగు నుండి బయటకు తరలించారు. చిన్న పిల్లలను



భుజాలపై తీసుకుని దాటించారు. ఈ సంఘటన రాష్ట్రంలోనే సంచలనం అయ్యింది. పోచాపురం బాలికలను వాహనం ద్వారా కొడిశెల ఆశ్రమ హై స్కూల్‌కు చేరారు. వాగు ప్రవాహం చూస్తే భయమేస్తుంది. ఈ ఉద్యోగం లేకున్నా పర్వలేదు. తన ప్రాణాలు పోతాయని, వేరే వాళ్ళు అయితే వెనుతిరిగి వెళ్ళేది. కానీ అప్పయ్య వైద్యులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ధైర్యం చేసి పోలీసు అదికారులతో వాగులోకి దిగారు. ఈ విషయం వివిధ దినపత్రికల్లో వార్త ప్రచురితమైంది. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు ప్రశంసలు జల్లు కురిపించారు.

# మేడారానికి నిరంతరం విద్యుత్ వెలుగులు..!

**-నాలుగు క్లస్టర్‌లలో ముమ్మరంగా సాగుతున్న కరెంటు పనులు -ప్రతి టీంకు ముగ్గురు వంతెన నాలుగు టీంల సేవలు -ప్రతి జాతరకు ముందుగానే విద్యుత్ శాఖ పనులు -విరాజిమ్మనున్న జాతర ప్రాంగణంతా హిమస్ వెలుతురు -ట్రాన్స్ డీఈ కులుసం నాగేశ్వరరావు**

**మేడారం, ప్రభాతవార్త :**
పగలు, రాత్రి అనకుండా వేలాది మంది భక్తులు దేవతలను దర్శించుకుంటున్నారు. ఈ క్రమంలో విద్యుత్ అధికారులు తమదైన శైలిలో పనులు చేపట్టారు. మేడారం ప్రాంగణం అంతా జిగెలుమనే విద్యుత్ వెలుగులు వస్తున్నాయి. గద్దెల ప్రాంగణంలో వెలుగులు విరాజిమ్ము తున్నాయి. గద్దెల ప్రాంతం, జంపన్నవాగు, రెడ్డిగూడెం, ఆర్టీసీ బస్టాండ్ ఏరియాలలో ఆ టీంల సిబ్బంది పనిచేస్తున్నారు. ప్రతి టీంకు ముగ్గురు, లేక నలుగురు సిబ్బంది ఉంటున్నారు. లైన్‌లు పాతవి తీసి కొత్తవి అమర్చడం, ట్రాన్స్ ఫార్మర్‌లను పెట్టడం వంటి పనులను చేస్తున్నారు. ప్రతి రెండేండ్లకు ఒకసారి జరిగే సమ్మక్క సారలమ్మ మహాజాతరలో ప్రతిసారి కరెంటు సంస్థ వారు ముందస్తుగానే పనులు పూర్తి చేస్తున్నారు. మంత్రులు కలెక్టర్ పనుల్లో కరెంటు శాఖను మెచ్చుకుని అభినందిస్తున్నారు. 2024లో ఫిబ్రవరిలో జరిగే మహాజాతరకు కూడా అదేవిధంగా కొనసాగాలని అందరి ఆశిద్దాం అంటున్నారు. మేడారంలో ముమ్మరంగా పనులు



సాగడం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది. జంపన్నవాగు నుండి గద్దెల వరకు సెల్స్ డిపో నుండి చిలకలగుట్ట వరకు జంపన్నవాగు నుండి ఊరట్టం క్రాస్ వరకు, ఊరట్టం అర్చిగేటు నుండి కొత్తూరు వరకు కరెంటు పనులు ముమ్మరంగా చేస్తున్నారు. ఈ పనులను డీఈ పరిశీలించారు. ఆయన వెంట కరెంటు లైన్‌మెన్‌లు, లైన్ ఇన్స్ పెక్టర్‌లు, సబ్ ఇంజనీర్‌లు, పాల్గొన్నారు.

**-విరాజిమ్ముతున్న విద్యుత్ వెలుగులు**

గద్దెల ప్రాంతాలలో పనులు పూర్తి కావడంతో విద్యుత్ వెలుగులు విరాజిమ్ముతున్నాయి. ట్రాన్స్



కో డీఈ కులుసం నాగేశ్వరరావు పర్యవేక్షణ చేస్తున్నారు. ఏ సమస్య వచ్చినా పరిష్కరించి సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నారు. ఎంతో కాలంగా ఉన్నతాధికారిగా పనిచేస్తున్న ఆయన ట్రాన్స్ కోలో ఆరితేరిన ఉద్యోగిగా సేవలందిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ప్రశంసిస్తున్నారు. అంతేకాకుండా జిల్లాలోని పలు మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు కూడా ఆయన సేవలను కొనియాడుతున్నారు. గతంలో వలెనే ఈ సారి కూడా జాతరలో ముందస్తుగానే పనులు పూర్తి చేసుకుని అందరి మన్ననలు పొందేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారు.

**ఏటూరునాగారం వార్త**
మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు

**- ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి**



**చొప్పదండి ప్రభాతవార్త:**
స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల చొప్పదండి విద్యార్థులు 4 గురు అండర్ 17 విభాగంలో సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఎస్. సంతోష్, బి. శేఖర్, బి. వైష్ణవి, కె. అంజలిలను ప్రధానోపాధాయయులు వి. రాజిరెడ్డి ఫిజికల్ డైరెక్టర్ కె. క్రిష్ణ ఎస్‌ఎంసి చైర్‌పర్సన్ మమత పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలు నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈనెల 21 నుండి 22 వరకు రెండు రోజులు జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు పిడి క్రిష్ణ కృషితో నెట్‌బాల్, సాఫ్ట్‌బాల్‌లో విశేషంగా రాణిస్తున్నారని తెలిపారు. క్రీడలు విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసంతోపాటు క్రమశిక్షణను పెంపొందిస్తాయని జాతీయస్థాయిలో రాణిస్తే ఉన్నత చదువులతో పాటు కొన్ని కేటగిరి ఉద్యోగాలకు రిజర్వేషన్ వర్తిస్తుందని తెలిపారు. విద్యార్థులు మరింత పట్టుదలతో కృషి చేసి జాతీయ జట్టుకు ఎంపిక కావాలని ఆశిస్తు విద్యార్థులకు శుభాశీస్సులు అందజేసినారు.

## వార్షికోత్సవానికి రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

**చొప్పదండి ప్రభాతవార్త:**
చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయ ప్రథమ వార్షికోత్సవానికి చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం రావాలని ఆలయ కమిటి నాయకులు ఆహ్వానించారు. ఈ మేరకు ప్రథమ వార్షికోత్సవ కరపత్రాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు. ఈనెల 24న ఉదయం 9 గంటలకు నగర సంకీర్తన, 25న సాయంత్రం 6.30 నిమిషాలకు కళ్యాణ మహోత్సవం 26న ప్రథమ వార్షికోత్సవ పౌర్ణమి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యేకు వివరించారు. వార్షికోత్సవానికి హాజరవుతానని ఎమ్మెల్యేకు తెలిపారు. రవికుమార్, తమ్మడి కనకరాజు, నాగోతు వినోద్‌కుమార్, మొలుమూరి రమేష్, నాగరాజు, వడ్నాల స్వప్న నవీన్ కుమార్, వినీల్, పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరచాలి : పీవో



**ఏటూర్‌నాగారం, డిసెంబర్ 20, ప్రభాతవార్త:**
విద్యార్థినీ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా ఉత్తమ ప్రతిభ కనరబరచాలని ఐటిడిఏ పీవో అంకిత్ (ఐఏఎస్) అన్నారు. బుధవారం స్థానిక కొమరం భీం స్టేడియంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా జోనల్ స్థాయి క్రీడోత్సవాలు బుధవారం ప్రారంభిం చారు. ఈసందర్భంగా పీవో మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణిస్తూ మంచి లక్ష్యాలను సాధించా లని ఆకాక్షించారు. ఈ క్రీడల ప్రారంభోత్సవం సందర్భంగా భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, హన్మకొండ, వరంగల్, జనగాం జిల్లాల నుండి దాదాపు 1900 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ జోనల్ స్థాయి క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి భద్రా చలంలో కిన్నెరసానిలో జరిగే రాష్ట్ర స్థాయి ట్రైబల్ మీట్ కు పంపడం జరుగుతుందని పీవో అన్నారు. ఈ



సందర్భంగా విద్యార్థులు నృత్య ప్రదర్శలు చేసి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో డిడి పోచం, మహబూబాబాద్ డిడి ఎర్రయ్య, జిసిసి డిఎం ఇఎన్. ఆర్ ప్రతాప రెడ్డి, ఏటూర్‌నాగారం ఐటిడిఏ ఏటిడివో దేశీరామ్, ఏసిఎంవో రవీందర్, హన్మకొండ ఏసిఎంవో శ్రీరాములు, ఏటూర్‌నాగారం ఐటిడిఏ డిఇవో సారయ్య, ఏసిఎంవో వాగ్య, హన్మకొండ స్పోర్ట్స్ ఆఫీసర్ హెచ్‌ఎం ఆర్ డా. కిష్టు, ఇఎన్‌ఆర్ ఆదినారాయణ, మహబూబాబాద్ స్పోర్ట్స్ ఆఫీసర్ డి. మోహన్ స్కౌట్ ఆఫీసర్ బి. గోపాల్‌రావు, ఇఎన్‌ఆర్ జిడిసిడివో సుగుణ, మహబూబాబాద్ జిసిడివో విజయ మరియు పీ జిహెచ్‌ఎంలు, ఎస్‌ఏలు, పీడీలు, వార్డెన్లు, ఎస్‌జిటి లు, ఎస్‌సిఆర్‌పి లు వివధ శాఖల ఇంచార్జిలుగా వ్యహరించారు.

# ఎమ్మెల్యే దొంతిని కలిసిన స్వచ్ఛంద సంస్థల బాధ్యులు

నర్సంపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త

నర్సంపేట డివిజన్ తెలంగాణ స్వచ్ఛంద సంస్థల బాధ్యులు నూతన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు చేసే కార్యక్రమాలను నా సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. స్వచ్ఛంద సంస్థలు సమాజానికి



ఉపయో గపడే మంచి కార్యక్రమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులు గిరిగాని సుదర్శన్, ఉపాధ్యక్షులు ఎర్రబోయిన రాజశేఖర్, కార్యదర్శి బెజ్జంకి ప్రభాకర్, లీడ్ ఫౌండేషన్ బాధ్యుడు కాసుల రవికుమార్, స్వేచ్ఛ శ్రీ బాధ్యులు మైసా వసంత వినియోగ దారుల మండలి బాధ్యుడు ఈగ సత్య నారాయణ, నాగెల్లి సారంగం, సంస్థల సభ్యులు కాసుల వెంకటచారి, రాముసేవక్, తక్కళ్లపెల్లి రవీందర్, వేముల సాంబయ్య పాల్గొన్నారు.

# పనుల పురోగతిని మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలి

**- జిల్లా అడిషనల్ కలెక్టర్ పర్మార్ పింకేష్‌కుమార్**

జనగామ టౌన్, డిసెంబరు 20 ప్రభాతవార్త :

జనగామ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న పనుల పురోగతిని మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ పర్మార్ పింకేష్‌కుమార్ సూచించారు. బుధవారం జనగామ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న పనులను అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ సందర్శించారు. ఈసందర్భంగా బృహత్ పట్టణ ప్రకృతి వనం, డంపంగ్‌యార్డు, బయోమైనింగ్ పనులు, రాంనగర్‌లో మానవ వ్యర్థాల శుద్ధీకరణకేంద్రాన్ని, ఫిల్టర్ బెడ్‌లోని నీటిశుద్ధికేంద్రాన్ని, నిర్మాణంలో ఉన్న మోడల్ వెజ్-నాన్‌వెజ్ మార్కెట్‌యార్డు నిర్మాణం పనులను, శ్మశానవాటిక





ప్రాంతాలను ఇన్‌చార్జి మున్సిపాలిటీ కమిషనర్ చంద్రమౌళితో కలిసి అదనపు కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. అనంతరం నెల్లుట్ల ప్రాంతంలోని మురికినీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మించుటకు గాను స్థలాన్ని పరిశీలించారు. జరుగుతున్న పనులు పురోగతిని వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకరావాలని అన్నారు. పనులలో జాప్యం జరగకుండా చూడాలని, పనులను వేగవంతం చేసి క్రమంతప్పకుండా నిర్మాణాలు చేపట్టి నిర్దేశించిన సమయంలోపు పూర్తి చేసేందుకు కృషిచేయాలన్నారు. పనుల పురోగతిని మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ మహిపాల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహరహిత సమాజ నిర్మాణంలో బాగస్వాములు కావాలి

గార్ల, డిసెంబర్20 ప్రభాతవార్త:

బాల కార్మికులు, బాల్యవివాహముల రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు, యువత, ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని కైలాష్ సత్యర్థి చిల్డరన్స్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ డి.వసుంధర కోరారు. బాల్యవివాహాలు, పిల్లల అక్రమరవాణా, బాలకార్మికుల నిర్మూలన, పలు అంశాలపై మండలంలోని వివిధ పాఠశాలలో సంస్థ ఆద్వర్యంలో అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసి పిల్లలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు బాల్యవివాహాలతో బాలికలకు భవిష్యత్తులో ఏర్పడే ఆరోగ్య సమస్యలు, పుట్టబోయే పిల్లలకు ఆరోగ్య, మానసికఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని సూచించారు. తమ తల్లిదండ్రులకు పూర్తి అవ గాహన కల్పించి బాల్యవివాహాలు జరపకుండా ప్రోత్సహించాలని కోరారు. అపరిచితుల పట్ల, మెసేజ్‌లు, ఫోన్‌కాల్స్‌ల పట్ల పిల్లలు అప్రమత్తంగా ఉండాలని, అపరి చితుల మాయమాటలను నమ్మవద్దని, పిల్లలను అక్రమరవాణాకు పాల్పడు సంఘటనల పట్ల చాకచక్యంగా వ్యవహరించాలని సూచించారు. అమ్మా యిల పట్ల అబ్బాయిలు సోదరిభావంతో వ్యవహరించాలని, సతప్రవర్త నను అతిక్రమించితే చట్టపరమైన చర్యలకు బాధ్యులు కావాల్సి



వస్తుంద న్నారు. బాలకార్మికులుగా మారకుండా పిల్లలు చదువుకోవాలని, మీరక్షణకు భంగం వాటిల్లితే 100, 1098 టోల్‌ఫ్రీ నంబర్లకు సమాచారం ఇవ్వాలని పెర్కొన్నారు. బాల్యవివాహాలు లేని భారత్, సమర్ధవంతమైన సమాజ నిర్మాణం కోసం తమవంతు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సంస్థ మండల బాధ్యులు సిఎస్‌ఎం బి.రమేష్, సిహెచ్ సోమన్న, హిమబిందు, విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపాల్ పి.రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులున్నారు.

# ఓటర్ల జాబితా త్వరలో పూర్తి చేయాలి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



రానున్న పార్లమెంట్ ఎన్నికలకు ఓటరు జాబితా తయారీతో పాటు ఎన్నికలకు పకడ్బందీగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలతో పార్లమెంట్ ఎన్నికల నిర్వాహణకు సంబంధించి తీసుకోవలసిన చర్యలపై బుదవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, మహేందర్‌జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు

# గోకుల్ నగర్ ట్రాఫిక్ సిగ్నల్‌ను వెంటనే పునరుద్ధరించాలి

ప్రభాతవార్త- సుబేదారి:

హనుమకొండ గోకుల్‌నగర్ జంక్షన్‌లో సిగ్నల్ వ్యవస్థ వెంటనే పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు. చాలా రోజులుగా సిగ్నల్ వ్యవస్థ పనిచేయకపోవడం వల్ల ట్రాఫిక్ జామ్ వల్ల ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని స్థానికులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. కార్పొరేటర్ కూడా దీనిపై సత్వర పరిష్కారం చూడాలని ప్రజలు, స్థానికులు, వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# ఎస్టీ జాబితాలో కలిపితే సహించేది లేదు

## జిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ

వెంకటాపురం(నూగూరు) ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని స్దానిక తాహశీల్దార్ కార్యలయం ఎదురుగా గోండ్వానా సంక్షేమ పరిషత్ అద్వర్యంలో ఎస్టీ జాబితాలో ఇతర కులాలను కలిపేందుకు జరుగుతున్న కుట్రపై ఒకరోజు రిలేదీక్ష కార్యక్రమం భుధవారం నాడు నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిఎస్‌పి రాష్ట్ర అద్యక్షుడు పాయం సత్యనారయణ హాజరైయ్యారు రిలేదీక్ష ప్రారంభించిన అయన ఈసందర్భంగా మాట్లాడుతూగతంలో ఎస్టీ జాబితాలో కలిపిన కులాలుపైనే ఇప్పటికి పోరాటం చేస్తున్నాం అని దాని ద్వారానే ఇప్పటికే ఆదివాసీలకి తీవ్ర అన్యాయం జరిగింది అని ఇప్పుడు మరల ప్రభుత్వాలు ఓటు బ్యాంక్ కోసం ఆదివాసీలకి అన్యాయం చేస్తున్నాయి అన్నారు అనంతరం రాష్ట్రకార్యదర్శి పూనెం సాయి మాట్లాడుతూ ఏజేన్సీలో వలసలు పెరిగి ఇక్కడ ఆదివాసీల అమాయకత్వాన్ని అసరాగా చేసుకోని దోచుకుంటున్నారు అని అదికారుల నిర్లక్ష్య దోరణి వలన చట్టాలు నిర్వీర్యం అవుతున్నాయి అని గత ప్రభుత్వం నిరుద్యోగ యువతకి దశాబ్దకాలం ఏం చేయలేక పోయింది అన్నారు ఏజేన్సీ డిఏస్సీ నిర్వహించకుండా నిరుద్యోగులని గుడాలకే పరిమితం జేసింది అన్నారు.ఈరిలే నిరహారదీక్షకి పలు ఆదివాసీ సంఘాలు సంఘీబావం తెలిపాయి ఈకార్యక్రమంలో కంతి వెంకటకృష్ణ,పూనెం ప్రతాప్,రేగ గణేష్,పలు సంఘాల నాయకులు కోర్సా నర్సింహామూర్తి,పర్శిక సతీష్,సురేష్,పడిగ నాగేశ్వరావు,చెలె ప్రసాద్ తదితరులు పాల్గోన్నారు.

# యువజనోత్సవాల పోటీలకు ధరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్,డిసెంబర్20,ప్రభాతవార్త

యువతలోని కళా నైపుణ్యాలతోపాటు సాహిత్య ప్రతిభా పాటవాలను, సాంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకునేందుకు యువతకు పోటీలు నిర్వహిస్తున్నందున ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక బుధవారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లాస్థాయి యువజనోత్సవ పోటీలను జిల్లా క్రీడల అధికారి బి.అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ నెల 23న ఉదయం 9గంటలకు ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. జనవరి 12స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న పోటీలకు యువత అత్యధికంగా పాల్గొని విజేతలుగా నిలువాలన్నారు. సాంస్కృతిక విభాగం, జీవన నైపుణ్య విభాగం అనే రెండు అంశాల నుండి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ధరఖాస్తు చేసుకునే వారు రెండు పాస్‌ఫోటోలు, వయసు దృవీకరణ పత్రం, ఎస్.ఎస్.సి మెమో, ఆధార్ జీరాక్స్‌లను వెంట తెచ్చుకోవాలన్నారు. పూర్తి వివరాలకు సెల్: 9290610949, 9640051306 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# మాజీ మంత్రిని పరామర్శించిన దయాకర్‌రావు

కురవి,డిసెంబర్20,ప్రభాతవార్త



మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ సొదరుడు గుగులోతు కిషన్ నాయక్ గుండెపోటుతో మరణించగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బుధవారం ఆమెను పరామర్శించారు. అధైర్యపడొద్దని ధైర్యం చెప్పారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నూకల నరేష్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# 22న మండల సర్వసభ్య సమావేశం

గార్ల, డిసెంబర్20 ప్రభాతవార్త:

ఈనెల22న మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మంధిరంలో ఈనెల22న ఉదయం 11గంటలకు ఎంపిపి అద్యక్షతన మండల సాధ్యారణ సర్వసభ్య సమావేశం నిర్వహించబడునని ఎంపిడిఓ రవీందర్ ఒక ప్రకటనలో పెర్కొన్నారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు తమ ప్రగతి నివేధికలను కంప్యూటరికరించి జీరాక్సులను మండల పరిషత్ కార్యాలయంలో ముందుగా సమర్పించాలని, ప్రగతి నివేధికలతో విధిగా సమావేశంనకు సకాలంలో హాజరుకావాలని పెర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరై సమావేశంను విజయవంతం చేయాలని సూచించారు.

# యథేచ్ఛగా వసూళ్ల దందా కథనంపై సిఎంహెచ్ఓ వివరణ

### విచారణతో పాటు చర్యలు తీసుకుంటాం
### డాక్టర్ రాజేష్, ముఖ్య అధికారి

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

వార్త పత్రికలో బుధవారం ప్రచురించిన బల్దియాలో యథేచ్ఛగా వసూళ్ల దందా కథనంపై సిఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని పలు డివిజన్ల పరిధిలో విధులు నిర్వహిస్తున్న కొంతమంది శానిటరీ ఇన్స్పెక్టర్లు జవాన్లు చిరు వ్యాపారుల నుంచి వసూలు చేయడం అలాగే



ట్రేడ్ లైసెన్స్ వ్యాపార అనుమతి రుసుము చెల్లింపు విషయంలో సిబ్బందికి కొంతమేరకు మిషన్ల కొరత ఉందని, రశీదు ఇచ్చే క్రమంలో కొంత జాప్యం జరగవచ్చునని, దీనిపై కూడా విచారణ చేపట్టామని తెలిపారు. అంతే కాకుండా కార్మికుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వచ్చిన నేప థ్యంలో అలాంటి వారిపై క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసు కుంటా మని తెలిపారు. అలాగే నగరంలో కోతులు, కుక్కల బెడద ఎక్కువైన నేప థ్యంలో చర్యలు చేపట్టే దిశగా వీధి కుక్కలు, కోతులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందా లను రంగంలోకి దించామని, వీటి సమస్య ఎక్కువగా ఉన్న కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చారు.

# దివ్యాంగులు సమాజానికి అమూల్య సంపద

### వివక్ష లేకుండా ఎదిగేలా చేయూతనివ్వాలి
### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజ

*ములుగు, డిసెంబర్ 20, ప్రభాతవార్త :*

దివ్యాంగులు సమాజానికి అమూల్య సంపదని ములుగు అడిషనల్ (స్థానిక సంస్థలు) కలెక్టర్ శ్రీజ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో బుధవారం జిల్లా కేంద్రంలో బండారు పల్లి రోడ్డులో ఉన్న గిరిజన భవన్‌లో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ములుగు ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం 2023 నిర్వహించడం జరిగింది. జిల్లా సంక్షేమ అధికారి ఈపీ ప్రేమలత అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ శ్రీజ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులు ఈ సమాజానికి అమూల్య సంపదని, ఎలాంటి వివక్ష లేకుండా వారు ఎదిగేలా అంతా చేయూత నివ్వాలని అన్నారు. జిల్లా దివ్యాంగుల్లో యువత ముందుకు రావాలని, హక్కుల పరిరక్షణ కోసం వారు కృషి చేయాలన్నారు. దివ్యాంగులు ఆత్మ స్థైర్యాన్ని కోల్పోవద్దని , దివ్యాంగులైన బాలికలు నృత్యాన్ని ప్రదర్శించడం




ఎంతో ప్రశంసనీయమని తెలిపారు. అనంతరం దివ్యాంగులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందించం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. అప్పయ్య, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ తుల రవి, దివ్యాంగుల సంఘం జిల్లా ప్రతినిధులు పి. శ్రీనివాస్, బి. శ్రీనివాస్, భద్రయ్య, సంతోష్ గౌడ్, ఎం. చంద్రమౌళి, పి. మాణిక్యం, దివ్యాంగులు, మహిళలు, పిల్లలు, వృద్ధులు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేయాలి

### రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

రానున్న పార్లమెంట్ ఎన్నికలకు ఓటరు జాబితా తయారీతో పాటు ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లలో సర్వం సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి బుధవారం వీడియో కాన్ఫరెన్స్‌లో వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ బాషా, ఆర్డీఓ వాసుచంద్ర, ఎలక్షన్ సూపరి టెండెంట్ విశ్వ నారాయణ పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ కొద్ది రోజుల్లో పార్లమెంట్ ఎన్నికలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్నికలు పక్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ఓటర్ల జాబితా నిర్ధేశించిన గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు.



అదేవిధంగా జాబితాలో తప్పులు లేకుండా చూడాలన్నారు. 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యే విధంగా చూడాలన్నారు. దీనికోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మార్పులు, చేర్పులు చిరునామా మారిన వారు చేసుకున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, సంబంధిత శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూకబ్జాల నుండి హనుమకొండ నగరాన్ని కాపాడాలి

*ప్రభాతవార్త- సుబేదారి:*

హనుమకొండ నగరంలో కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ అసైన్డ్ గుట్ట స్థలాలను కబ్జా చేస్తూ భూములను హరిస్తున్న ప్రభుత్వ స్థలాల్లో అక్రమ ఇర్మాణాలను చేపట్టి కమర్షియల్ షెడ్లను నిర్మిస్తున్న భూబకాసురులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ బుదవారం హన్మకొండ కలెక్టర్ సిక్తాపట్నాయక్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సోమిడి అంజన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిరాజు యాదవ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్టల శ్రీనివాస్ మాట్లాడుతూ గత సంవత్సరం నుండి హనుమకొండ రెవిన్యూ పరిధిలోని హంటర్ రోడ్డు జూపార్క్ ఎదురుగా గల మేయిన్ రోడ్‌లో ఉన్న ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణాలను చేపడుతూ ప్లాట్లుగా మార్చి మధ్య దళారుల ద్వారా లబ్ధిదారులకు అమ్మడమే కాకుండా షెడ్లను కిరాయిలకు ఇచ్చుకుంటూ ప్రభుత్వ స్థలాలను కాజేస్తున్నారు. సర్వే నెంబర్ 964లో ఉన్న హంటర్ రోడ్డు పక్కనే గల బఫర్ జోన్‌లో గల గుట్ట స్థలాలను ఇటీవలనే కొందరు భూకబ్జాదారులు గుట్టను తొలగచి రాత్రికి రాత్రి స్థలాల్లో భారీ కమర్షియల్ షెడ్లను నిర్మించారని ఈ వ్యవహారంపై వార్త జాతీయ దినపత్రిక ప్రత్యేక కథనాలు ప్రచురితమయ్యాయి. కాగా ఉన్న అధికారుల ఆదేశాల మేరకు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు రెండు రోజుల క్రితం కమర్షియల్ షెడ్లను వదిలేసి ప్రక్కనే గల నిరుపేదల యొక్క గుడిసెలను భూ కబ్జాదారులు వేసిన భారీ షెడ్లను వదిలేసారని బీసీ నేతలు అధికారుల తీరు పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే న్యాయం రాజేం దర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్, జిల్లా కలెక్టర్ మాయ మవుతున్న ప్రభుత్వ గుట్ట స్థలాలను సర్వే చేయించి దారులను గుర్తించి వారిపై చట్ట పరమైన చర్యలు తీసు కోవాలని బీసీ నేతలు కోరు తున్నారు. అక్ర మంగా నిర్మిం చిన షెడ్లను వెంటనే తొల గించాలని బీసీ నేతలు డిమాండ్ చేశారు.



# వరంగల్ వార్త

## ప్రతివిద్యార్థి ఉన్నతంగా అలోచించాలి

*ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్*



ప్రది విద్యార్థి ఉన్నతంగా అలోచించాలని,వ్యసనాల వైపుదృష్టి మర్చలకుండా చదువుపై మాత్రమే మనస్సు లగ్నం చెయ్యాలని ప్రముఖ సైకాలజి అద్యాపకులు గుడిబోయిన పూర్ణచందర్ విద్యార్ధులకు సూచించారు.బుదవారం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ అద్వర్యంలో విద్యార్ధినిలకు పూర్ణచందర్‌చే మోటివేషన్ కార్యక్రమం కళాశాల ప్రిన్స్‌పాల్ పొక్కుల సదానందం అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో సైకాలజి అద్యాపకులు పూర్ణచందర్ ముఖ్య అతిదిగా వచ్చి మాట్లాడారు.పరిక్షల సమయంలో అన్ని సబ్ జెక్టులపై పట్టు సాదించాలని అందుకు ఏ పనిని అయినా వాయిదా వెయ్యకుండా వెంటనే పూర్తి చేసే మనస్థత్వం అలవర్చుకోవాలని ,అప్పుడే విజయం సాదిస్తామన్నారు. ఇంటర్ వృత్తి విద్యాఅధికారి సమ్మెట సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థినీలు కళాశాలలో అద్యాకులు చెప్పిన ప్రతి అంశాన్ని ఇష్టంగా విని నేర్చుకోవాలన్నారు. అనంతరం పూర్ణచందర్‌ను సన్మా నించారు.ఈ కార్యక్రమంలో బాలుర కళాశాల ప్రిన్స్‌పాల్ వీరేందర్, లైబ్రేరియన్ పెండ్లి అశోక్,ఎన్ఎస్ఎస్ప్రోగ్రాంఆఫీసర్ స్వాతి ,కళాశాల అద్యాపక బృందం పాల్గొన్నారు.

## బాధిత చిన్నారికి ప్రభుత్వ తోడ్పాటు



*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

హన్మకొండ జిల్లాలోని రెడ్డి కాలనీకి చెందిన మహమ్మద్ నసీమ్ హైమద్ దంపతులకు ఇద్దరు అబ్బాయిలు. చిన్న అబ్బాయి ఎండి ఆదిల్ హైమాద్‌కు కొంత కాలంగా బోన్ క్యాన్సర్‌తో బాధపడు తున్నారు. లక్షలలో వైద్యం చేయించు కోలేక పేదరికంతో బాధపడుతున్న ఆ కుటుంబం మంత్రి కొండ సురేఖకు కలిసి వారి బాధను విన్నవించారు. చలించిపోయిన మంత్రి కొండ సురేఖ వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చి సమస్య తీవ్రతను తెలియజేశారు. వెనువెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులకు చెప్పి వారికి అయ్యే ఖర్చు ప్రభుత్వం భర్తిసుంది అని హామి ఇచ్చారు. పేద ప్రజల వైద్యానికి మన ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆపదలో ఉన్న రోగులను ఆదుకునేందుకు అన్ని విధాల అండగా ఉంటామని మంత్రి అన్నారు. ఆర్థిక స్థోమత కారణంగా ఎవరు దిగులుపడవద్దు వారికి మన ప్రజా ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి అండగా ఉన్నారు. అని మంత్రి సురేఖ అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం పేద ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ప్రజా వైద్య సమస్యల దృష్ట్యా ఆరోగ్యశ్రీ 5లక్షల నుండి 10లక్షల వరకు పెంచిన ఘనత మన ప్రభుత్వంకు దక్కుతుందని అటవీశాఖ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.

## టీఎస్ఆర్టీసికి రానున్న 2050 కొత్తబస్సులు

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



త్వరలో టిఎస్ఆర్టిసిలో 2050 కొత్త బస్సులు వస్తున్నాయి. ఆర్టీసి ఎండి సజ్జనార్ రద్దీ ఎక్కువగా ఉండే రూట్ బస్సుల్లో కొందరు ప్రయాణికులు ప్రమాదకర రీతిలో ప్రయాణం చేస్నుత్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆర్టిసి ఎండీ సజ్జనార్ తెలిపారు. ప్రయాణికులకు రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులు అందుబాటులోకి తీసుకురావాలని టీఎస్ఆర్టిసి నిర్ణయించింది. నాలుగైదు నెలల్లో దాదాపు 2050 కొత్త బస్సులు అందుబాటులోకి వచ్చే ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. అందులో ఒక 1050 డిజిల్, వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయని ఆర్టీసి ఎండి. సజ్జనార్ తెలిపారు.

## జనగామ వార్త



## పోలీస్‌స్టేషన్‌ను తనిఖీచేసిన ఏసీపీ

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



బచ్చన్నపేట మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను బుధవారం సాయంత్రం జనగామ ఏసీపీ దేవేందర్‌రెడ్డి తనిఖీచేశారు. ఈసందర్భంగా సిబ్బంది పనితీరు, విధుల నిర్వహణపై ఎస్‌ఐతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో సత్సంబంధాలతో కలిగి ఉండాలని సూచించారు. విధులపట్ల బాధ్యతతో మెలగాలని, ఫిర్యాదుదారుల సమస్యలు వెంట వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం రికార్డులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఐ సతీష్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నిత్యావసర వస్తువులు పంపిణీ

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



పాలకుర్తి మండలం లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన మద్ది కుంట్ల చంద్రయ్య అనారోగ్యంతో మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించి 25కిలోల బియ్యం, నిత్యావసరాలను ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్‌లు అందించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఉపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్‌కు ట్రస్టు సభ్యులు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మృతుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందచేసిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎస్సీకాలనీలో మహిళ రాజమణి మరణించగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. అనంతరం కుటుంబ సభ్యులకుఆర్థిక సాయం అందచేశారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ ఎప్పుడు వారి కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు లింగాలఘణపురంలో మండలసభ

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లా లింగాలఘణపురం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఈనెల 21(గురువారం) మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సురేందర్‌నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ చిట్ల జయశ్రీ అధ్యక్షతన జరిగే ఈ మండల సమావేశానికి నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. సభకు ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## పార్లమెంట్ ముట్టడిలో పాల్గొన్న యువజన కాంగ్రెస్ నాయకులు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*




పాలకుర్తి మండలకేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీవీ.శ్రీనివాస్ పిలుపు మేరకు తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి ఆదేశాలతో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, పాలకుర్తి ఇన్‌చార్జి ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఆదేశాలతో పార్లమెంట్, రాజ్యసభ సభ్యుల సస్పెన్షన్‌కు నిరసనగా పెరిగిన పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలకు నిరసనగా దేశంలో పెరుగుతున్న నిరుద్యోగానికి నిరసనగా బుధవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో పాల్గొన్నారు. అనంతరం పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్‌యాదవ్, పాలకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్‌నాయక్, పాలకుర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్, పెద్దవంగర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బిసు హరికృష్ణ, కమలాకర్, దుర్గేశ్, వివిధ జిల్లాల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు, ముఖ్య యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రాద్రి దేవస్థాన ప్రధాన అర్చకులుగా



## నలుగురికి పదోన్నతి

*భద్రాచలం, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న నలుగురు అర్చకులను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ప్రధాన అర్చకులుగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులను అందజేశారు. కే.విష్ణువర్ధనాచార్యులు, పీ.రాఘుభద్రాచార్యులు, కే.కిరణ్‌కుమార్, ఎస్.కిరణ్‌కుమారాచార్యులకు పదోన్నతి వరించగా .. వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా సోమవారం జరిగిన శ్రీరామ (నిజరూపాలంకరణ) ఊరేగింపు ప్రారంభ శుభముహూర్తన ఈ ఉత్తర్వుల పత్రాలను అర్చకులకు ఈవో అందజేశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన అర్చకస్వాములు హర్షం వ్యక్తం చేశారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

### -కేసు నమోదు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాకలో అక్రమ రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టరును బుధవారం ఉదయం పట్టుకున్నట్లు బూర్గంపహాడ్ ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు. అక్రమ ఇసుక తరలిస్తున్న సమాచారం అందుకున్న ఎస్ఐ రాజ్ కుమార్ తన సిబ్బందితో దాడి చేసి ఇసుక ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## వైభవోపేతంగా అయ్యప్ప పడిపూజ

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో స్వామి మాల ధరించిన స్వాములందరూ కలిసి బుధవారం స్థానిక హై స్కూల్ సెంటర్ నందు మహా పడిపూజ కార్యక్రమాన్ని వైభవపేతంగా నిర్వహించారు. ఈ పడిపూజ కార్యక్రమంలో భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు హాజరయ్యారు.

## అథ్లెటిక్స్‌లో రాష్ట్రస్థాయి క్రీడలకు గురుకులం విద్యార్థులు ఎంపిక

*ములకలపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త :*



మండల కేంద్రమైన ములకలపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల పాఠశాలకు చెందిన విద్యార్థులు అథ్లెటిక్స్ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ సునీత బుధవారం తెలిపారు. అండర్-14, 16, 12, 16 పరుగుపందెంలో పి.అఖ్విలసాయి(బంగారు పతకం), టి.దివ్యశ్రీ(బంగారుపతకం), పి.లోహిత(సిల్వర్ పతకం), ఎన్.భావన(సిల్వర్‌పతకం)లు సాధించగా అండర్-14 లాంగ్‌జంప్‌లో కె.ఇందు సిల్వర్‌పతకం, అండర్-14 600 మీటర్ల పరుగుపందెంలో ఐ.శ్రీహర్షిత(బ్రౌంజ్), అండర్-16లో టి.దివ్యశ్రీ బ్రౌంజ్ పతకాలు సాధించి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. అండర్-17 కబడ్డీ ఎస్‌జీఎఫ్ గేమ్స్‌లో ప్రణతిశ్రీ, సుమాంజలి, విజయకుమారిలు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని వీరిని ఆమెతో పాటు పీడీ, పీఈటీ నాన్సి, సుజాతలతో పాటు ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి క్రీడలు హన్మకొండలో జరగనున్నట్లు ఆమె తెలిపారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

*చుంచుపల్లి, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*



గౌతంపూర్‌కాలనీ పంచాయతీలో సీనియర్ కాంగ్రెస్‌నాయకుల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలిపాక సత్యనారాయణ, సుబ్బారెడ్డి, అబ్బులు ఆధ్వర్యంలో ముందుగా కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎంపీ కరుణాకర్, లక్ష్మణ్, రత్నకుమార్, టైలర్ రవీందర్, నారాయణ, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిల్వచేసిన ఇసుక సీజ్ చేసిన అధికారులు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 20 :*

మణుగూరు మండలంలోని రామానుజవరం, సాంబాయిగూడెం గ్రామాల్లోని పలు ప్రాంతాల్లో అక్రమంగా గోదావరి నుండి తరలిచి నిల్వ ఉంచిన ఇసుకను బుధవారం రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి ఆదేశాల మేరకు అక్రమ ఇసుక నిల్వలు గుర్తించి రెవెన్యూ అధికారులు సీజ్ చేసినట్లు తెలిపారు.

## మీ హక్కుల కోసం నిలదీస్తాం

### -విప్లవ కార్మిక సంఘాల కూటమికి ఓటు వేయాలి

### -ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షులు వెంకటేశ్వరరావు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 20 :*

సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో విప్లవ కార్మిక సంఘా కూటమికి ఓటు వేయాలని, మీ హక్కుల కోసం యామజాన్యాన్ని, ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షులు వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియాలో పర్యటించి ఈ నెల 27న జరగనున్న సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో భాగంగా ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోడ్ ఆఫ్ డిసిప్లేన్ పేరుతో కార్మిక సంఘాల గొంతుని, కార్మికుల హక్కులు కాలరాసే వ్యవహారాలను ఎండగట్టాలన్నారు. నిరంతంరం కార్మికుల పక్షాన పోరాడే విప్లవ కార్మిక సంఘాలైన చక్రంలో సుత్తి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు జె.సీతారామయ్య, నాసర్ పాషా, సిద్దయ్య, నాగేశ్వరరావు, అనురాధ, రాసుద్దీన్, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటలతో శారీరక దారుఢ్యం పెంపొందుతుంది

**దుగ్గొండి, డిసెంబర్ 20, ప్రభాతవార్త**

క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం పెంపొందుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులను బుధవారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 19న హన్మకొండ, వరంగల్ జిల్లాల అథ్లెటిక్స్ అసోసియేషన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ జవహార్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించారు. వివిధ పోటీలలో మహాత్మజ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల విద్యార్థులు 16మంది పాల్గొని బహుమతులు, మెమోంటో సర్టిఫికెట్లను పొందారు. అండర్ 10 విభాగంలో ఎస్. శివకుమార్ వందమీటర్ ద్వితీయ బహుమతిని పీ.నాని వంద మీటర్లో తృతీయ 300 మీటర్‌తో తృతీయ బహుమతి వెండి కంస్య పథకాలతో మెమెంటో సర్టిఫికెట్లు సాధించారు. అండర్ 12లో ఎస్.జోగేందర్ 100 మీటర్,400 మీటర్, 600 మీటర్, లాంగ్ జంప్ విభాగంలో ప్రథమ బమువుతితో పాటు గోల్డ్ మెడల్ సాధించారు. అండర్ 14లో ట్రయటిల్లన్ విభాగంలో బి.తరుణ్, తృతీయ బహుమతి, కాంస్య మెరిట్ సర్టిఫికెట్ సాధించారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్, సుకుమార్, ప్రభాకర్, రాజు, బషీర్,



వీరేందర్, కృష్ణమూర్తి, సందీప్, ఎన్.రమేష్, లక్ష్మణ్, సునిత, అనిత, పీఈటీ సతీష్, ప్రేమలత, శేఖర్, బాలకొమురెల్లి, వెంకన్న, సుమన్, నరేష్, రవీందర్, రాధిక, బుచ్చయ్య అరుణ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో 35వ అన్నదానం



**నర్సంపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో ఆలయ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజా మహోత్సవంలో 35వ మహాన్నదానం దాతలు కీ.శే.వీరయ్య సూర్య జ్ఞాపకార్థం వారి కుమారులు నర్సంపేట లారీ ఓనర్స్ అసోసియేషన్ ములుగు అశోక్, తాటికొండ శ్రీనివాస్ ఫర్టిలైజర్ అసోసియేషన్ నర్సంపేట జంగిలి రమేష్, రమాదేవి, దేషు శివకుమార్ సుజాత, ఓంసాయి రియల్ ఎస్టేట్ నర్సంపేట రాహుల్ వర్మ లాస్యటుడే మధుసూధన్‌దేవకి చిలకమ్మనగర్‌లు చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు స్వీకరించి అర్చకులు నిరాకర సాహు పూజ నిర్వాహణలో అభిషేకాలు జరపగా స్వామివారి నైవేధ్యాన్ని శిరస్సు పై దరించి పదునెట్టాంబడి ముందు ఆవరణలో మాలదరస్వాములకు భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, దొడ్డ రవీందర్‌గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్యగుప్తా, శ్రీరాముల శంకరయ్య, దొడ్డ వేణుగుప్తా, మల్యాల రాజుగుప్తా, శింగిరికొండ వేణుగోపాల్‌గుప్తా, శింగిరికొండ రామ్‌రాజ్ అరుణగుప్తా, ఆలయ కమిటీ అర్చకులు గురుస్వాములు, గుమస్తాలు, వంటశాల బృందంతో రాము శ్రీదర్‌రాజు, భరత్ కార్తిక్ తదుపరి దాతలు బంధు మిత్రులు కుటుంబ సభ్యులు పలు గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్‌కు మల్లంపల్లి విద్యార్థిని ఎన్నిక

**దుగ్గొండి, డిసెంబర్ 20, ప్రభాతవార్త**



మండలంలోని మల్లంపల్లి హైస్కూల్‌కు చెందిన ఏ.కీర్తణ రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్‌కు ఎంపి ౖందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భద్రమ్మ అన్నారు. మండలంలోని స్థానిక పాఠ శాలలో బుధవారం కీర్తణ రాష్ట్ర స్థాయి స్టాప్ట్‌బాల్‌కు ఎంపికైనందున విద్యార్థినిని శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పీఈటీ వీరగాని స్వప్న మాట్లాడుతూ ఈ నెల 14న కాకతీయ యూనివర్సిటీలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ అండర్ 17 సంవత్సరాల విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికైందన్నారు. ఈ నెల 21, 22, 23 తేదిల్లో నిర్మల్‌లో రాష్ట్ర స్థాయి స్టాప్ట్‌బాల్ పోటీల్లో పాల్గొంటార న్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు భవిష్యత్‌లో మంచి మార్గం చూపిస్తాయన్నారు. ఆటలతో మానసిక ఉల్లాసం శారీరక దారుఢ్యం పెంపొందిస్తుందన్నారు. కష్టపడి ఇష్టంతో ఆడితే అనుకున్న గమ్యం నెరవేరుతుందన్నారు. అనంతరం విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చుక్క రమేష్, పాఠశాల చైర్మన్ ముప్పారపు జగదీశ్వర్, ఉపాధ్యాయులు రాధా రాణి, కృపాల్, శ్రీనివాస్, మహేందర్, రావుల దేవేందర్, రఘునాథం, సుధాకర్, కిషన్, నాగరాణి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బ్యాంక్ లీగర్ అడ్వైజర్‌గా పెండెం శివానంద్ నియామకం



**నర్సంపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త**

నర్సంపేట పాకాల మహిళా బ్యాంక్ లీగల్ అడ్వైజర్‌గా పెండెం శివానంద్‌ను నియమిస్తున్నట్లు పాఖాల మహిళా బ్యాంక్ అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా శివానంద్ మాట్లాడుతూ మహిళా బ్యాంక్ అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. న్యాయ సేవ సదస్సులతో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. తన నియామకానికి సహకరించిన పాలకవర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఇమ్మడి పద్మ, గొర్రె రాధ, గొడిశాల వనజ, గండు శ్రీదేవి, మాణిక్యం, పాఖాల రంజిత్, కీసరి విజయ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో మాధవన్న

**నర్సంపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త**

స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబ సభ్యులు బుధవారం వేములవాడ రాజరాజేశ్వరస్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. మాధవరెడ్డితో పాటు ఆయన భార్య శాలినిరెడ్డి, కుమారుడు అభియుక్త్‌రెడ్డి, కూతురు అనన్యరెడ్డిలు స్వామివారికి మొక్కులతో పాటు ఆలయార్చకుల ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కోడెను కట్టి మొక్కులు అప్పగించారు. ఇటీవల జరిగిన శాసన సభ ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా మాధవరెడ్డి తన మొక్కులను అప్పగించారు.



# నర్సంపేట వార్త

## ఉపాధిహామి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



**చెన్నారావుపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త**

జాతీయ ఉపాధిహామి పనులపై గ్రామాలు ప్రత్యేక దృష్టిపెట్టాలని డీపీవో కల్పన అన్నారు. మండలంలోని జల్లి గ్రామంలో బుధవారం సందర్శించారు. గ్రామంలో కొనసాగిన అభివృద్ధి పనులను పరిశీలించారు. అలాగే గ్రామ పంచాయతీ అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి రికార్డులు రిజిస్టర్లు పరిశీలించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామి ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల వారిగా అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నాయో తెలుసుకున్నారు. పనుల నిర్వాహణపై వారికి దిషానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ ఉపాధిహామి లక్ష్యాన్ని చేరుకునేలా సిబ్బంది పనిచేయాలన్నారు. రోజువారి పనితీరు పురోగతిని ఆన్‌లైన్‌లో ఉంచాలన్నారు. పనుల నిర్వాహణ నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో ఏపిడి సాయిచరణ్, ఎంపిడివో భారతి, ఎంపివో శ్రీధర్‌రాజు, ఏపీవో అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మినీ క్రిస్టమస్ వేడుకలు



**నల్లబెల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని బుధ వారం ఘనంగా మినీ క్రిస్టమస్ వేడుకలు అంగన్వాడీ సెంటర్లో జరిగాయి. అంగన్వాడీ టీచర్ పరికి సువర్ణ ఆధ్వర్యంలో మినీ క్రిస్టమస్ వేడుకలు నిర్వహించగా ముందుగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణి కార్యక్రమం చేపట్టారు. అనంతరం క్రీస్తుకు సంబంధించిన ప్రేమ సుగుణాలను చిన్నారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కారోబార్ పులి చక్రపాణి, చిన్నారులు చిన్నారుల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప భక్తుల పడిపూజ

**చెన్నారావుపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త**



మండల కేంద్రం చెన్నారావుపేటలో అయ్యప్ప భక్తులు బుధవారం పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక అయ్యప్ప భక్తుడు గొడిశాల సురేందర్‌గౌడ్ ఇంట్లో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పస్వామి పటం వద్ద భక్తులు, స్వాములంతా వివిధ అభిషేకాలతో పూజలు నిర్వహించి పలు అర్చన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం అయ్యప్పస్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో గురుస్వామి, గుగులోతు భద్రు, గోపాల్, మహేందర్, కృష్ణ, సురేందర్, భవాని తదితరులు ఉన్నారు.

# అన్ని వేళలా అండగా ఉంటా

**-మున్నూరు కాపు సంఘం సమావేశంలో ఎమ్మెల్యే పాయం**



మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 20 ః అన్ని వేళల మున్నూరుకాపులకు అండగా ఉంటానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు పట్టణంలోని వేణు రెస్టారెంట్ ఫంక్షన్ హాల్ నందు పినపాక నిర్వహించిన మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో మున్నూరు కాపులకు ఇచ్చిన మాట ప్రకారం కళ్యాణ మండపాన్ని పూర్తి చేసి అప్పగిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం మ్యానిఫెస్టోలో మున్నూరు కాపు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. తొలుత మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాయంను పూల మాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ కో ఆర్డినేటర్ వలసాల వెంకటరామారావు, మణుగూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు వస్సం కృష్ణమోహన్, గాండ్ల సురేష్, డాక్టర్ గాజుల కోటేశ్వరరావు, గోపిశెట్టి శివయ్య, ఆవుల కనకయ్య, మర్రి సారంగపాణి, మల్లయ్య, శ్రీనివాస్, సత్యనారాయణ, బాబు, ముత్తయ్య, బేతంచర్ల వెంకటేశ్వర్లు, గాజుల రమేష్‌కుమార్, గాజుల పూర్ణచందర్‌రావు, నాగేశ్వరరావు, అశ్వాపురం మున్నూరు కాపు సంఘం నాయకులు ఉసా అనిల్‌కుమార్, కమటం సురేష్, నరేష్, సురేందర్,బూర్గంపాడు మండల నాయకులు వేణు, రామారావు, పినపాక మండలం నాయకులు బొడ్డు ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.



## ముక్కోటి ఏకాదశి ఉత్సవాల కరపత్రం విడుదల చేసిన కలెక్టర్

కొత్తగూడెం, డిసెంబర్ 20 – ప్రభాతవార్త: ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు భద్రాచలం విచ్చేయు భక్తులకు సమాచార కరపత్రం ఉపయోగపడుతుందని కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం ఐడీవోసిని తన ఛాంబర్‌లో కరపత్రాలను ఆవిష్కరించారు. ఉత్సవాల సమాచారాన్ని భక్తులు తెలుసుకోవ దానికి ఈ కరపత్రం సమగ్ర సమాచారంతో పాటు బస్సులు, రైళ్లు, లడ్డూ ప్రసాదాలు, కౌంటర్లు, మరుగుదొడ్లు, పార్కింగ్ స్థలాలు, ప్రాథమిక వైద్య కేంద్రాలు తదితర సమాచారం పొందుపర్చడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మదుసూదన్ రాజు, డీపీఆర్‌వో శ్రీనివాస్, జెడ్పీ సీఈవో విద్యాలత, డీఎంహెచ్‌వో శిరీష, మైనార్టీ సంక్షేమాధికారి సంజీవరావులు పాల్గొన్నారు.

## ప్రతి డిమాండ్‌ను సాధించి పెట్టాం



**-మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 20 యావత్ సింగరేణి కార్మిక వర్గానికి గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి డిమాండ్‌ను టీబీజీకేఎస్ సాధించి పెట్టిందని మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన బుధవారం కేపీయూజీ మైన్ గేట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 27 తేదీన సింగరేణిలో జరగబోయే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు సింగరేణి పరిశ్రమ భవిష్యత్తు, కార్మికుల భవిష్యత్తు తేల్చనున్నా యని అన్నారు. అనునిత్యం కార్మికుల పక్షాన పోరాడే టీబీజీకేఎస్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జాతీయ సంఘాలు హక్కులు పోగొట్టడమే తప్ప తిరిగి తీసుకురాలేదన్నారు. సింగరేణి సంస్థలో ప్రైవేటీకరణను మరింత వేగం పెంచిన సంఘాలు ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీలే అని అన్నారు. ఆ రెండు సంఘాలు టీబీజీ కేఎస్‌పై అసత్య ఆరోపణలు చేయడం దుర్మార్గమైన విధానం అన్నారు. ఈ సమావేశంలో కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ అబ్దుల్ రవూఫ్, వీరభద్రయ్య, కాపా శివాజీ, సీహెచ్‌వీ రెడ్డి, వర్మ, నాగెల్లి వెంకటేశ్వర్లు, సురేష్, శ్రీనివాస్, అఖిల్, సాగర్, మహేష్ పాల్గొన్నారు.

## జిల్లా ఫాస్ట్రాక్ పోక్సో కోర్టులో ఫుల్‌టైం జుడీషియల్ ఆఫీసర్‌ను నియమించాలి




కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 20 – ప్రభాతవార్త: అత్యాచారం, లైంగిక నేరాలకు వ్యతిరేకంగా పిల్లల రక్షణ కోసం ఫాస్ట్రాక్ స్పెషల్ కోర్టు ఏర్పాటు అయినప్పటికీ పూర్తి స్థాయిజుడీషియల్ ఆఫీసర్ నియమించలేదని, వెంటనే ఫుల్‌టైం జుడీషియల్ ఆఫీసర్‌ను నియమించాలని న్యాయవాద పరిషత్ జిల్లా యూనిట్ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీస్, కన్స్యూమర్ కోర్టు ఏర్పాటు చేయాలని, అదనపు బాధ్యతగా నిర్వహిస్తుండగా వల్ల కేసు పురోగతి ఆలస్యం అవుతోందని, తద్వారా బాధితులకు ఇబ్బంది జరుగుతుందని జిల్లా యూనిట్ అధ్యక్షుడు అనుబోలు రాంప్రసాద్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి, వేణుగోపాలరావు, విఠల్ పాతూరి, కొప్పడ మురళి, రామారావు, అరికల రవికుమార్, శివకుమార్, మధుకర్, రవితేజ, రమేష్ నాయక్, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## గరిమెళ్లపాడు నర్సరీని పరిశీలించిన ఐటీడీఏ పీవో

చుంచుపల్లి, డిసెంబర్ 20 – ప్రభాతవార్త: మండలంలోని ప్రశాంతినగర్ పంచాయతీలో ఉన్న గరిమెళ్లపాడు గ్రామంలో ఉన్న నర్సరీ, పండ్ల తోటలను ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ పరిశీలించారు. రహదారి ప్రతిపాదన రైల్వే ట్రాక్‌పై వంతెన నిర్మాణం, మామిడి, జామ తోటల అభివృద్ధి, స్థానికులకు ఈ తోటల్లో ఉపాధి కల్పించడం, ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డులు, ఎరకం భూమిలో మునగ పెంపకం, తదితర అంశాలపై సమీక్షించారు. ఆయన వెంట తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో మందా మంగమ్మ, ఎంపీవో గుంటి సత్యనారాయణ, సర్పంచ్ పద్మ, ఏపీవో డేవిడ్ రాజ్, స్పెషల్ ఆఫీసర్ సురేష్, పంచాయతీ కార్యదర్శులు రఘు, భాష, ఉపేందర్, రఘుపతి, పిల్లి నాగరాజు, అనీల్‌లు పాల్గొన్నారు.

## దీపాలంకరణ పోటీలు


మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 20 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు సింగరేణి డే సందర్భంగా మంగళవారం రాత్రి మహిళలకు దీపాలంకరణ పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు ఏరియా ఎస్వోటూ జీఎం ఈసం కృష్ణయ్య బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు లేడీస్ క్లబ్ సెక్రటరీ కవిత, సభ్యులు రమా, భాస్కరి, కవిత, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, సేవా సెక్రటరీ షాకీరా, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ జాన్ వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

## వన్‌టౌన్‌ను సందర్శించిన ఎస్‌డీపీవో

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 20 – ప్రభాతవార్త:



కొత్తగూడెం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఎస్‌డీపీవో రెహమాన్ సందర్శించారు. ప్రతి రికార్డులు పరిశీలించి స్టేషన్‌లో వచ్చే ఫిర్యాదులతో మంచిగా ప్రతి సిబ్బంది ప్రవర్తించి వారి సమస్యని తొందరగా పరిష్కరించాలని సూచించారు. భార్యాభర్తల పంచాయతీల కౌన్సిలింగ్ ఎలా చేస్తున్నారని, పలు అంశాలపై పోలీస్ స్టేషన్ సిబ్బందితో చర్చించడం జరిగింది. వన్‌టౌన్ సీఐ కరుణాకర్, ఎస్సై శ్రీనివాస్, విజయ, సిబ్బంది పాల్గొన్నారు.

## ముక్కోటి, వైకుంఠ ఏకాదశి పూర్తి సమాచారం కోసం క్యూఆర్ కోడ్

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 20 – ప్రభాతవార్త: ముక్కోటి వైకుంఠ ఏకాదశి 2023 సందర్భంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూట్, పార్కింగ్ స్థలాలు, లడ్డూ ప్రసాదం, స్టాల్స్, వైకుంఠ ద్వార దర్శనం, సెక్టార్ ప్లాన్ గురించి పూర్తి సమాచారం కోసం క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వినీత్ తెలిపారు. మరింత సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేసుకోవాలని చెప్పారు.

## సంస్థ పరిరక్షణకు సహకరించాలని ఖమ్మం సీపిని కోరిన జీఎం



**ఇల్లందు,అర్బన్,డిసెంబం20, ప్రబాతవార్త:** ఖమ్మం జిల్లా పోలిస్ కమిషనర్ విష్టువారియర్‌ను ఇల్లందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ మంగళువారం మర్యాదపూర్వకంగ కలిసిపుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగ జీఎంతో సీపి మాట్లాడుతూ, ఇల్లందు ఏరియాలోని గనులపరిస్థితి, కార్మికుల సంక్షేమ వంటి అంశాలను అడిగి తెలసుకున్నారు. ఇల్లందు ఏరియాకు సంబందించిన కొంత ఓసీ ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలలొఉందన్నారు. ప్రస్తుతం మిసివేసిన ఓసీ ప్రాంతంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయటం జరిరిందన్నారు. సంస్థ ఆస్తుల పరిరక్షణ కోసం పోలీసుశాఖసహకారం ఎప్పటికిఉండాలని కోరారు.. అయన వెంట సేక్యుర్టీ అదికారి ఆంజిరెడ్డి, సాంబయ్యా, కమ్యూనికేషన్ సెల్ ఇంచార్జీ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## దీపాలంకరణ పోటీలో పాల్గొన్న మహిళామణులు



**ఇల్లందు,అర్బన్,డిసెంబర్20, ప్రబాతవార్త:** సింగరేణి దినోత్సవం సందర్భంగ సంస్థ పనిచేస్తున్న మహిళా కార్మికులకు, సేవా సమితి సభ్యులకు ట్రైన్సీస్‌కు, ఉద్యోగులకు, కార్మికుల కుటుంబ సభ్యులకుమంగళవారం నిర్వహించిన దీపాలకరణ పోటీలో పాల్గొని అలరించారు. ఈ పోటీలను సేవా సమితి అధ్యక్షురాలు నిమ్మి అనంద్ అధ్వర్యలంలో నిర్వహించారు. ఈ క్రీడల్లో పాల్గొని గెలుపొందిన వారికి డిసెంబర్ 23న జరిగే సింగరేణి డే సందర్భంగ బహుమతులు అందజేస్తున్నట్లు సింగరేణి అధికారలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సన్ మేనేజర్ మోహన్‌రావు, ఏరియా సీనియర్ పర్సన్ మేనేజర్ సాయి స్వరూప్, సింగరేణి యుపీఎస్ ప్రధానోపాద్యాడు వెంకటేశ్వర్లు, సుధాకర్, శ్రీనివాస్ సేవా సమితి కోర్డినేటర్ సాంబయ్య, కార్యదర్శి విజయ, సులక్షణ, కిషోర్, సేవా మెంబర్లు, శిక్షకులు పాల్గొన్నారు.

## ఉత్తమ గృహాల పరిశీలన



**ఇల్లందు,అర్బన్,డిసెంబర్20, ప్రబాతవార్త:** సింగరేణి డే ను పురస్కరించుకోని సింగరేణి సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగ కార్మికులు నివాసం ఉంటున్న క్వాటర్స్‌లను అందగాఅలంకరించుకున్నవారి, పచ్చదనం, మొక్కలు పెంపకం చేపట్టిని వారిని ఎంపిక చేసే కార్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ బుధవారం ఏరియాఎన్విరాల్‌మెంట్ అదికారి ధనూంజయ్‌రెడ్డితో పాటు నిర్వహక కమిటీ సభ్యులు రవికుమార్, శివకుమార్,, కృష్ణ తదితరులు సందర్శించి హరిత గృహలనుఎంపిక చేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ఈ నెల 23న నిర్వహించే సింగరేణి డే రోజున బహుమతులు ప్రధానం చేయనున్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**మరిపెడ,డిసెంబర్20,ప్రభాతవార్త** మరిపెడ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జెడిగా పెండెం గణేష్, ప్రధానోపాద్యాయురాలిగా బాలనాగు నవ్య వ్యవహరించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఉపాధ్యాయులై వినూత్నరీతిలో ఆకట్టుకునే బోధించారు. విద్యార్థి ఉపాధ్యాయులు పాఠశాల వాతావరణం ఆహ్లాదకరంగా ఉందని ఉపాధ్యాయులుగా దీటుగా బోధించామని తాముకూడా భవిష్యత్తులో ఉపాధ్యాయులై సమాజసేవలో పాల్గొంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఈవో దేవి, డిప్యూటి డిఈవో ఉష, ఎంఈవో వైశాలి, ప్రధానోపాధ్యాయులు అనంతరావు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మాంత్రిని పరామర్శించిన సిపిఐ నేతలు



**కురవి,డిసెంబర్20,ప్రభాతవార్త** మండలంలోని పెద్దతండా మాజీ సర్పంచ్, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ సొదరుడు గుగులోతు కిషన్‌నాయక్ గుండెపోటుతో మరణించగా కురవికి చెందిన సిపిఐ నాయకులు బుధవారం మాజీ మంత్రిని పరామర్శించారు. కిషన్‌నాయక్ కుమారుడు శ్రీరామ్‌నాయక్, జెడ్పి చైర్‌పర్సన్ ఆంగోతు బిందులను ఓదార్చారు. పరామర్శించినవారిలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి కర్ణం రాజన్న, బుడమ వెంకన్న, పొలెపాక వెంకన్న, కామ సంజీవరావు, బండారి వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## భవననిర్మాణ కార్మికులకు అడ్డా స్థలం ఏర్పాటు చేయాలి



**గార్ల, డిసెంబర్20 ప్రభాతవార్త:** ఉపాధికోసం నిత్యం మండల కేంద్రానికి వస్తున్న భవననిర్మాణ కార్మికులకు అన్ని సౌకర్యాలతో అడ్డాను ఏర్పాటు చేయాలని భవననిర్మాణ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తడబోయిన శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అడ్డాస్థలం ఏర్పాటు చేయాలని తెలంగాణ భవననిర్మాణ కార్మికసంఘం (సిఐటియు) ఆద్వర్యంలో బుధవారం ఆందోళన చేపట్టారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు వివిధ గ్రామాల నుండి కార్మికులు ఉపాధిపనుల కోసం నిత్యం మండలకేంద్రానికి వస్తుంటారని, సరియైన అడ్డా లేకపోవడం మూలాన అనేక ఇబ్బందులు పడుతుంటున్నారన్నారు. భవననిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు వెల్ఫేర్‌బోర్డులో కార్డు లేనివారు తీసుకోవాలని, ఉన్నవారు రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. గతప్రభుత్వ హయాంలో భవననిర్మాణరంగంలో ఉన్న నిధులను కార్మికులకు ఉపయోగించకుండా, లక్షబైకులు ఇస్తామని సంబందిత మంత్రి హామీచేసి ఇవ్వక కార్మికులను మోసం చేసిందని ఆవేధన వ్యక్తం చేశారు. కాంగ్రేస్ ప్రభుత్వంలోనైనా కార్మకుల సమస్యల పట్ల స్పందించాలని, ప్రతిమండలానికి కార్మికుల అడ్డా షెడ్లు, మంచినీటి వసతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు గారె కోటేశ్వరావు, శ్రీశైలం, ప్రసాద్, కొనుగోటి యాకన్న, సిఐటియు మండల కన్వినర్ కందునూరి శ్రీనివాస్, నాయకులు మౌలానా, తాళ్ళూరి రవీందర్, కంఠెం వెంకన్న, జడశ్రీను, వీరయ్య, సత్యం, లల్లూ, ఏసు, మేస్త్రీలు, కార్మకులు, తదితరులున్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మహాపడిపూజ



**మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,డిసెంబర్20,ప్రభాతవార్త** మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ బుధవారం అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక అయ్యప్ప ఆలయ పూజారి నంబుద్రిస్వామితో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును, మాజీ ఎమ్మెల్యే ఆరూరి



రమేష్‌ను ఘనంగా సత్కరించారు. పడిపూజలో నియోజకవర్గంలోని అయ్యప్పస్వాములు, భక్తులు పెద్దఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో అయ్యప్ప నామస్మరణ చేశారు. అనంతరం స్వాములకు శంకర్‌నాయక్ బిక్షను వడ్డించి వారితో కలసి బిక్ష చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, గురుస్వాములు, కన్నెస్వాములు తదితరులు పాల్గొన్నారు.

## బాలవికాస సేవలు వర్ణణాతీతం




**మరిపెడ,డిసెంబర్20,ప్రభాతవార్త** బాల వికాస స్వచ్ఛంద సేవాసంస్థ నిరుపేదలకు చేస్తున్న సేవలు వర్ణణాతీతమని మరిపెడ జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబులు అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని బాలవికాస స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో అనాథ వృద్దుల ఆధరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ నేటికాలంలో పేదలను గుర్తించి నిత్యవసర సరుకులు, దుస్తులు పంపిణీ చేయడం గర్వకారణమైన విషయం అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మిగతా స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఆపదలో ఉన్న పేదలకు, విద్యార్థులకు ఆర్థికసాయం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాలవికాస ప్రొగ్రామ్ మేనేజర్ లతాప్రతాప్‌రెడ్డి, అమూల్య, సూర్య ఫర్టిలైజర్ ఉప్పల కృష్ణమూర్తి, మహాలక్ష్మి, వై.రమ్య, బాగ్య, మండల కోఆర్డినేటర్ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ముట్టడిలో పాలకుర్తి యువజన నాయకులు

పెద్దవంగర,డిసెంబర్20,ప్రభాతవార్త

పార్లమెంట్, రాజ్యసభ సభ్యుల సస్పెన్షన్‌కు నిరసనగా, పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలకు నిరసనగా దేశంలో పెరుగుతున్న నిరుద్యోగానికి, రాజకీయ నాయకులపై చేస్తున్న ఈడి దాడులకు నిరసనగా మోడీ హటావో దేశ్ కా బచావో అనే నినాదంతో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బివి శ్రీనివాస్ పిలుపు మేరకు, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి, తెలంగాణ యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి ఆదేశాలతో బుధవారం ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో పాల్గొని అనంతరం పార్లమెంట్ ముట్టడిలో పాల్గొన్నారు.



ఈ కార్యక్రమంలో బనుక శివరాజ్, ధరావత్ రాజేష్‌నాయక్, పెద్దవంగర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ, మాదాసు హరీష్, కమలాకర్, దుర్గేశ్, వివిధ జిల్లాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యాకయ్యకు నివాళులు అర్పించిన తోటకూరి శ్రీనివాస్


పెద్దవంగర,డిసెంబర్20,ప్రభాతవార్త



మండలంలోని అవుతాపురం గ్రామంలో మహంకాళి యాకయ్య(55) మరణించగా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తోటకూరి శ్రీనివాస్ యాకయ్య పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అధైర్యపడొద్దని కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయన వెంట గ్రామపార్టీ అధ్యక్షుడు రవి, ప్రభాకర్, సోమయ్య, గద్దల స్వామి, సుధాకర్, చింత భాస్కర్, సంపత్, సత్తయ్య, గోపాల్, హరీష్, బాను, విగ్నేష్, చాట్ల సోమయ్య, వెంకన్న, లక్ష్మినారాయణ, రేణుక, పద్మ, సమీనా, సులోచన, కాసోజు సోమాచారి తదితరులు ఉన్నారు.

## గులాబీ పార్టీవిడిచి సీపిఐలో దళిత కుటుంబాలు

ఆళ్లపల్లి డిసెంబర్20ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలో ఆళ్లపల్లి గ్రామానికి చెందిన 11 దళితకుటుంబాలు బుధవారం సీపిఐ జిల్లా కార్యలయంలోసీపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాష ఆద్వర్యంలో బీఆర్ఎస్ పార్టీని వీడి11 దళితకుటుంబాలు సీపిఐ పార్టీలో చేరారు.వారికి కండువాలు కప్పి సీపిఐ పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వీరు కమ్యూనిస్టు పార్టీకి చెందిన వారేనని కొన్ని కారణాల వల్ల బీఆర్ఎస్ లోకి వెల్లి మళ్లి సీపిఐ పార్టీలోకి వచ్చారని వారు అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఓడినా గెలిసినా ఎప్పుడు ప్రజలతోనే ఉంటుందని వివిద పార్టీలు వచ్చి పోతుంటాయని కమ్యూనిస్టుపార్టీ ఎన్ని సంవత్సరాలైనా ప్రజల మద్యలోనే ఉంటుందని వారు దీమ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కండే రాంబాబు,క్రిష్ణ,మోహన్‌రావు,ముసలయ్య,రామ్మూర్తి వైస్ ఎంపీపి రేసు ఎల్లయ్య తదితరులు పాల్గోన్నారు.

## క్రిస్మస్ వేడుకలపై సమావేశం

కొత్తగూడెం, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:

కొత్తగూడెం తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని మండఆలలకు చెందిన కొన్ని సంఘాలపాస్టర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా మండల అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం క్రిస్మస్ వేడుకలకు నియోజకవర్గంలోని అన్నిర మంలాల్లో పాస్టర్లతో నిర్వహించేందుకు ఈ కమిటీని ఏర్పాటు చేశారు. వారిని సీసీవోసీ కమిటీ సభ్యులతో ఎన్నుకున్నారని, అధ్యక్షుడిగా సదానందం, కార్యదర్శిగా జాన్ సందీప్, ట్రెజరర్‌గా తామస్‌లు ఎన్నుకున్నారు.

## ఏజెన్సీలో దొంగల బెడద

### కిరాణా షాపులో సుమారు లక్షన్నర చోరి

### భయం గుప్పెట్లో ఏజెన్సీ ప్రాంత ప్రజలు

ఆళ్లపల్లి డిసెంబర్20ప్రభాతవార్త:



ఏజెన్సీలో కిరాణా షాపులో నగదు చోరి కావడంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డఏజెన్సీ ప్రాంతప్రజలు.వివరాలలో కెళితే మండలకేంద్రంలో మంగ్లవారం మర్కోడు గ్రామంలో రణం మల్లిఖార్జున్ కిరాణా షాపులో సమారు లక్షన్నరపైగా నగదు చోరి కావడంతో ఏజెన్సీప్రాంత ప్రజలు అవక్కాయారు. మంగ్లవారం రాత్రి 9.45 నిమిషాలకు యదావిదిగా కిరాణాషాపుబంద్ చేసి ఇంటిపోయిన యజమానులు ఉదయం.బుదవారం కిరాణషాపు యజమానిషాపు వద్దకు వెళ్లగానే షాపు తలుపులు తీసిఉండటంతో బయపడి తక్షణమే స్థానిక ఎస్సై సమాచారం ఇవ్వడంతో ఎస్సై రతీష్ సంఘటణ స్థలానికి సిబ్బందితో క్లూస్‌టీం ఎర్పాటు చేసి కిరాణ షాపును పరిశీలించారు.సీసి పుటేజ్ ఆదరంగా రాత్రి 10 గంటల సమయంలో చోరి జరిగిందని నిర్దాన కావడంతో దుండగులు తలుపులు పగలుకొట్టి నగదును చోరి కావడం గ్రామ ప్రజలు పల్లె గ్రామాలల్లో ఇంతకు ముందు ఎన్నడు దోంగతాలు జరగలేదని ఇదే మొదటి సారి కావడంతో ప్రజలు ఇలాంటి దొంగతనాలు జరగకుండా అరికట్టాలని తక్షణమే చోరి చేసిన దండగుటను శిక్షించాలని వారి ఆవేదన వ్యక్తం చేశారు.

## ఐక్య తల్లిదండ్రుల సంఘం అధ్యక్షునిగా అయితా

ములకలపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త :



మండల కేంద్రమైన ములకలపల్లిలో ఐక్య తల్లిదండ్రుల సంఘం నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ జిల్లా సెలక్షన్‌బోర్డు చైర్మన్ చిప్పా రాంప్రసాద్, జిల్లా అధ్యక్షులు పి.వసంత్ సమక్షంలో ఎన్నుకున్నారు. కమిటీ మండల నూతన అధ్యక్షునిగా అయితా శేషగిరిరావు, మండల ప్రధాన కార్యదర్శులుగా శ్రీరాముల నాగేశ్వరరావు, శెనగపాటి రవి, పుష్పాల చందర్‌రావు, మండల కార్యనిర్వాహక అధ్యక్షులుగా పద్దం నర్సింహారావు, పువ్వాల లలితారావు, అదనపు అధ్యక్షులుగా మిరియాల శ్రీనివాసరావు, పుల్లూరి వేనుగోపాల్, కొదుమూరు వీరగోపాల్‌లు ఎన్నికయ్యారు. అనంతరం నూతన అధ్యక్షునికి సెలక్షన్ బోర్డు జిల్లా కమిటీ బాధ్యులు నియామక పత్రాన్ని అందజేశారు. ఆ సంఘం బాధ్యులు శంకరాచారి, మేకల వెంకటేశ్వర్లు, శెనగపాటి సీతారాములు, బిక్కుమళ్ల భాస్కర్‌లు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## అయ్యప్ప భక్తులు మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నెల్లికుదురు, డిసెంబర్ 20, ప్రభాతవార్త



భక్తి మార్గంతోపాటు ప్రజాసేవ మార్గంలో పయణించే మహానాయకుడు, గత కొన్ని సంవత్సరాలుగా అయ్యప్ప మాలవేస్తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అయ్యప్ప గొప్ప భక్తుడని,ఆయనతో కలిసి అయ్యప్ప దైవ సన్నిది పడిపూజ కార్యమ్రంలో పాల్గొన్నందకు ఎంతో అనందంగా ఉందని ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు,ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహబాద్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన నియోజకవర్గ పరిధిలో అయ్యప్ప స్వాములు,భక్తులు బారీగా నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తోపాటు తాము బిక్షా కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు.

## పది ఇసుక ట్రాక్టర్లు పట్టివేత : ఎస్సై

నర్సింహులపేట,డిసెంబర్ 20, ప్రభాతవార్త



మండలంలోని ఆకేరువాగు నుండి అనుమతులు లేకుండా తరలిస్తున్న పది ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై గుండ్రాతి సతీష్ అన్నారు. బుధవారం మండలంలోని ఆకేరువాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే సమాచారం మేరకు పోలీస్,రెవిన్యు శాఖల ఆధ్వర్యంలో ఇసుక రాంపుల్లో నిర్వహించిన దాడుల్లో ఏలాంటి పత్రాలు లేకుండా,ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా ఇసుకను తరలిస్తున్న 10ట్రాక్టర్లను పట్టుకుని కేసె నమోదు చేసినట్లు తెలిపారు.ఈ దాడుల్లో తహశీల్దార్ వివేక్,పోలీస్ సిబ్బంది,కృష్ణ,రవి,విజయ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన యాజమాన్య పద్దతులతో అధిక దిగుబడులు

నర్సింహులపేట,డిసెంబర్ 20, ప్రభాతవార్త



పంటల సాగులో రైతులు నూతన యాజమాన్య పద్దతులు పాటిస్తే అధిక దిగు బడులు సాధించవచ్చునని లైకో విత్తనాలు విక్రయ అధికారి రవికు మార్ అన్నారు.మండలంలోని కుడియా తండాలో రాము మిర్చిపంటలో పంటసాగుపై ఏర్పాటు చేసిన అవగాహాణ సదస్సులో ఆయన మాట్లాడుతూ...రైతులు పంటలు సాగు చేసెటప్పుడు నాణ్యమైన విత్తనాలను ఎంచుకోవాలని,మేము అందించే విత్తనాలు చీడ,పీడలకు తట్టుకుని అధిక పంట దిగుబడి రావడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యుటర్ రవీందర్,రవి కుమార్,పాపాల లింగన్న,సతీష్,రెడ్యా తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలు సందర్శించిన సిడిపిఓ

**గంగారం, డిసెంబర్ 20, ప్రభాతవార్త**

గంగారం మండలంలోని కోమట్లగూడెం, నర్సిగూడెం, చింతగూడెం, జంగాలపల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలను బుధవారం గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి నిలోఫర్ అజ్మీ సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేసి వివరాలు సేకరించారు. గర్భిణీలు, బాలింతలతో మాట్లాడి ఆరోగ్య పరిరక్షణ, పోషకాహార ప్రాధాన్యతల గురించి కౌన్సిలింగ్ ఇచ్చారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పూర్వ ప్రాథమిక విద్య సామర్థ్యాలను పరిశీలించారు. ఆరోగ్యలక్ష్మి పథకం అమలు తీరుపై సమీక్షించారు. ఈ సందర్భనలో సిడిపిఓతో పాటు ఆ ప్రాంత సూపర్వైజర్ రామలక్ష్మి పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు సెయింట్‌జోన్స్ విద్యార్థులు



**కేసముద్రం, డిసెంబర్ 20, ప్రభాతవార్త**

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు కేసముద్రంలోని సెయింట్‌జోన్స్ విద్యార్థులు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 19న తొర్రూరులో నిర్వహించిన జిల్లా స్థాయి నెట్‌బాల్ పోటీల్లో 14, 17 సంవత్సరాల విభాగాల్లో ఈ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. 14 సంవత్సరాల విభాగంలో వాంకుడోతు జీవన్, ఇస్లావత్ రోహిత్, ఎండి అల్తాఫ్, ఎండి అస్తాఫ్, దారావత్ అఖిల్, 17 సంవత్సరాల విభాగంలో వాంకుడోతు రత్నం, దరంసోతు వంశీ, దిలీప్, చరణ్‌లు రాష్ట్రస్థాయికి ఎంపికైన వారిలో ఉన్నారని పాఠశాల కరస్పాండెంట్ కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వీరు ఈనెల 21 రంగారెడ్డి జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. వీరి ఎంపిక పట్ల కరస్పాండెంట్‌తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది హర్షం వ్యక్తం చేసారు. విద్యార్థులను అభినందించారు.

# చొప్పదండి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**-సమస్యలపై ఆవగాహన ఉంది -ఎన్నికల మానిఫెస్టో హామీలన్ని వంద రోజుల్లో నెరవేరుస్తాం -ఎవరికి కమీషన్‌లు ఇవ్వద్దు -రాష్ట్రంలో ఆదర్శవంతమైన ప్రజాపాలన కొనసాగుతుంది -చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం**



**గంగాధర, ప్రభాతవార్త.**

సమస్యలపై అలుపెరుగని పోరాటం చేశానని అన్నిపరిస్కరించి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం మండలపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్యసమావేశంలో మాట్లాడారు. నూతనంగా ఎమ్మెల్యేగా గంగాధర మండల సమావేశానికి రావడం ఆనందంగా ఉందన్నారు. గత పది సంవత్సరాలుగా సమస్యలపై అగాహన ఉందన్నారు. ప్రతి సమస్యను నెరవేర్చుతానని అన్నారు. ఎవరికి కమీషన్‌లు ఇవ్వవద్దని తెలిపారు. రాష్ట్రంలో ఆదర్శవంతమైన పాలన కొనసాగుతుందని అన్నారు. తనను సన్మానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల సర్పంచ్‌లు సమస్యలను లేవనెత్తగా కొన్నింటిని అప్పటికప్పుడు అధికారులతో మాట్లాడారు. సభ్యుల సమ స్యలు ఇలాగ్రామాలలో పెం పుడు జంతువుల బెడద బాగా ఉందని గ్రామాల సర్పంచ్‌లు సమస్యను లేవనెత్తగా వాటిని స్థానికంగా పరిస్కరిం చుకోవాలని అటవి శాఖ అధికారిణి కిరణ్‌మయి అన్నారు. రెవెన్యూ సమస్యలు గత పదేండ్లుగా పరిస్కారం కాలేదని ఒద్యారం, కురిక్యాల గ్రామాల ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. విధ్యుత్ సమస్యలపై ప్రస్తావిస్తూ ఉప్పరమల్యాల గ్రామంలో నిత్యం కరెంటు కోతలు ఉన్నాయని సబ్‌స్టేషన్ సమస్యలవల్ల ఇబ్బందులు ఉన్నాయని సమస్యల వెంటనే పరిస్కరించాలని కోరారు. ర్యాలపల్లిలో పెద్దమ్మగుడి వద్ద ట్రాన్స్ షార్మర్‌కోసం పలు మార్లు అధికారులకు విన్నవించిన ఫలితం లేదని ఎంపిటిసి అట్ల రాజిరెడ్డి అన్నారు. ఉపాధిహామి అధికారిణి లోకేశ్వరీ పనులు చేయించడంలో సమాచారం ఇవ్వడం లేదని క్ష్మిదేవిపల్లి సర్పంచ్ విజయలక్ష్మి సభకు తెలిపారునారాయణపూర్ గ్రామ పరిధీలోని ఇస్తారుపల్లికి ప్రత్యేక డీలర్ దూపాయం కావాలని సర్పంచ్ ఎండి నజీర్ కోరారు. వెంటనే మంజరు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రకృతివనం మొక్కలకు నీరు అందిస్తే ట్యాంకర్ బిల్లులు రావడం లేదని గ్రామ సర్పంచ్‌లంతా అన్నారు. ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థుల చదువుకు ఆటంకం ఏర్పడుతుందని వెంటనే డిప్యూటేషన్‌పై టీచర్లను ఇవ్వాలని



ఒద్యారం సర్పంచ్ కోరారు. గ్రామాలలో బస్సు సౌకర్యం లేదని గత 10 ఏండ్ల సమస్యను చెప్పి పట్టిం చుకోవడం లేదని నాగిరెడ్డిపూర్ ఎంపిటిసి బాగ్యలక్ష్మి అన్నారు. బస్సు సౌకర్యం కల్పించడం సరియోందేనని అందకు అటో డ్రైవర్లకు బృతి పోతుందని దానిపై అలోచిం చాలని గట్టుభూత్కూర్ సర్పంచ్ కంకణాల విజేందర్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కలుగజే సుకొని బస్సులు వెళ్లని గ్రామాల జాబితా తయారు చేయాలని ఆర్‌టిసి అధారులకు తెలిపారు. కొన్ని సమస్యలను అధికారులకు సూచించి పరిస్కరించారు. ఆకార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు శ్రీరాం మధూకర్, మండల తహాసీల్దార్ రమేష్, మండల అభివృద్ధి అధికారి మల్హోత్రా, ఐసిడిఎస్ అధికారిణి కస్తూరి, వైస్ ఎంపిపి కంకణారాజగోపాల్‌రెడ్డి గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కొసమెరుపు, సర్వసభ్యవేశం జరుగుతుండగా ఇతరులు వచ్చి సమావేశంలో కూర్చోవడాన్ని గుర్తించిన ఎంపిడివో సమావేశహాలులో నుండి వెళ్ళి పోవాలని ప్రకటించారు.




## విద్యారంగ సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తాలి

**కేసముద్రం, డిసెంబర్ 20, ప్రభాతవార్త**



రాష్ట్రంలో నెలకొని ఉన్న విద్యారంగ సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తాలని కొత్తగూడ ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూసంనేని సాంబశివరావుకు ఎఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు నద్దునూరి అశోక్‌స్టాలిన్ విజ్ఞప్తి చేసారు. హైదరాబాద్‌లో బుధవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన అశోక్‌స్టాలిన్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్యానల్ స్పీకర్‌గా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. రాష్ట్రస్థాయిలో పెండింగ్ స్కాలర్‌షిప్పులు, ఫీజు రియం బర్స్‌మెంట్స్ గురించి ఇటీవల అసెంబ్లీలో గళం వినిపించిన సాంబశివరావు అదే రీతిలో విద్యార్థుల సమస్యలపై ధృష్టి సారించి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని కోరారు. ఇందుకు ఎమ్మెల్యే సాంబశివరావు సానుకూలంగా స్పందించినట్లు అశోక్‌స్టాలిన్ తెలిపారు.

## సత్యవతి తమ్ముడి కుటుంబానికి పరామర్శ

**కేసముద్రం, డిసెంబర్ 20, ప్రభాతవార్త**

ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ సోదరుడు కిషన్‌నాయక్ కుటుంబ సభ్యులను కేసముద్రం మండలానికి చెందిన పలువురు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కిషన్‌నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దామెరకొండ ప్రవీణ్, గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జీగా దూస రాము

**చొప్పదండి ప్రభాతవార్త:**

అంతర్జాతీయ క్రిష్ణ శ్రీ చైతన్య సమితి అద్యక్షులు కళ్యాణం అప్పారావు, ఉపాధ్యాక్షులు నలుమాచు చంద్రశేఖర్‌లు అయోద్య రామయ్య పున: ప్రతిష్ట కొరకు కోటి తలంబ్రాలు, దీపోత్సవం జరిగే కార్యక్రమానికి చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జీగా దూస రామును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కొరుకొండకు చెందిన క్రిష్ణ చైతన్య అద్వర్యంలో 13వ జ్ఞానయజ్ఞంలో బాగంగా గోటితో వొలిచే తలంబ్రాలు భద్రచలం, ఒంటిమిట్ట, అయోద్య రామయ్య ప్రాణ: ప్రతిష్ట, సీతారాముల కళ్యాణం కొరకు గోటితో వొలిచే కోటి తలంబ్రాలు 25 లక్షల దీపోత్సవం జరిగే దీక్ష జ్ఞానయజ్ఞంలో పాల్గొనుటకు భక్తులు ఇంటింటికి శ్రీరామనామం, చాలీసా పారాయణములు చేయాలని కోరారు. ఇట్టి నియమకాన్ని అభినందిస్తూ ఆలయ చైర్మెన్ గుర్రం హన్మంతరెడ్డి, దండె లింగన్న, డోలి రాజయ్య, కటకం మహేష్, విశ్వహిందు పరిషత్ అద్యక్షులు పడకంటి క్రిష్ణ, 4వ వార్డు కౌన్సిలర్ చేపూరి సత్యనారాయణ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

## సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండలం దేవుని తండా గ్రామ సర్పంచ్ పంతుల్ నాయక్ రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులకు బుధవారం బిఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మినర్సింహ రావు పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సనుగుల సర్పంచ్ లింగంపల్లి కరుణాకర్, సింగల్ విండో చైర్మన్ జలగం కిషన్ రావు, లింగంపేట ఎంపిటిసి రమేష్ రావు, నాయకులు లింగంపల్లి రాజం తదితరులున్నారు.



# డివిజన్లలో ఆగిన అభివృద్ధి పనులకు శ్రీకారం

## సమస్యల పరిష్కారానికి తగు చర్యలు

## నగర మేయర్ గుండు సుధారాణి

## మేయర్‌ను కలిసిన కార్పొరేటర్లు

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్



గ్రేటర్ వరంగల్ మహానగరంలోని డివిజన్లలో అపరిష్కృ తంగా ఉన్న సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చేపట్టనున్నట్లు నగర మేయర్ సుధా రాణి తెలిపారు. బల్దియా పరిధిలోని వరంగల్ (తూర్పు), పరకాల నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు బుధవారం ప్రధాన కార్యాలయంలో మేయర్‌ను కలిసి తమ డివిజన్‌లో ఎదుర్కొంటున్న సమస్యలైన నీటి సరఫరా, వీధి దీపాలు, శానిటేషన్ తదితర సమస్య లను త్వరగా పరిష్కరించేలా కమిష నర్‌తో చర్చిస్తామని, అలాగే త్వరితగతిన డివిజన్ల వారీగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అధి కారులను ఆదేశిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్‌తో పాటు కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, గందె కల్పన, బస్వరాజు కుమార స్వామి, కావేటి కవిత, పోశాల పద్మ, సుంకరి మనీషా శివకుమార్, మరుపల్ల రవి, గుండు చందన, బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, రామా తేజస్వి శిరీష్, ముష్కమల్ల అరుణ సుధాకర్, గద్దెబాబు, వస్కుల బాబు, చింతాకుల అనిల్ కుమార్, బస్వరాజు శిరీష శ్రీమాన్, సోమిశెట్టి ప్రవీణ్, మహ్మద్ పుర్ఖాన్, బోగి సువర్ణ సురేష్, ఆకుల మనోహర్, బాలినేని సురేష్ పాల్గొన్నారు.

# ఓటరు జాబితా దరఖాస్తుల పరిశీలన వేగవంతంగా చేపడుతాం

మొదటి పేజి తరువాయి:

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్, అధికారులు సర్ఫరాజు, లోకేష్‌కుమార్‌లు జిల్లా కలెక్టర్‌లతో రానున్న ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో ప్రజలు అందజేసిన ధరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మున్సిపాలిటి, గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన డెత్ రిజిస్టర్‌లను తప్పనిసరిగా పరిశీలించి వాటి కొరకు సమర్పించిన ధరకాస్తుల పరిశీలన వేగవంతంగా పూర్తి చేస్తామన్నారు. డబుల్ ఎంట్రీలను క్షున్నంగా పరిశీలించి చర్యలు తీసు కుంటు న్నామన్నారు. బూత్ లెవల్ అధి కారులకు ఓటరు నమోదు యాప్‌ను పూర్తిగా అవ గాహన పరిచి ఆన్‌లైన్ ద్వారానే ఓటరు నమోదును అత్యధికంగా చేపట్టేందుకు చర్యలు తీసు కుంటు న్నామన్నారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రాల్లో అత్యధిక ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రా లను గుర్తించి రెండు కిలోమీటర్ల దూరం ఉన్న వాటిని ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా నూతన కేంద్రాలకు పర్యవేక్షణ చేపట్టి చర్యలు తీసు కుంటు న్నామన్నారు. అదనపు పోలింగ్ అధికారుల కొరకు కాంట్రాక్టు లేదా ఓట్‌సోర్సింగ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటు న్నామ న్నారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో సహకార శాఖ అధికారి కుర్షిద్, మహబూబాబాద్, డోర్నకల్ రిటర్నింగ్ అధికారులు అలివేలు, నర్సింహరావు, తహశీల్దారు భగవాన్‌రెడ్డి, సైదులు, ఎన్నికల సెక్షన్ అధికారి రమణి, డిస్టిక్ మేనేజర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేయాలి

మొదటి పేజి తరువాయి:

నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జన గామ జిల్లా కలెక్టరేట్ కార్యా లయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్లు, పర్మార్ పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొ న్నారు. ఈసందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ మరికొద్ది రోజుల్లో పార్లమెంట్ ఎన్నికలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్నికలు పక డ్బందీగా నిర్వహించేం దుకు అన్నిచర్యలు తీసు కోవాలని సూచించారు. ఎన్నికల ఓటర్ల జాబితా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. జాబితాలో తప్పులు లేకుండా చూడాలన్నారు. 18 సంవత్స రాలు వయస్సు నిండిన ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు అయ్యే విధంగా చూడా లన్నారు. దీనికోసం అవగాహన కార్య క్రమాలు చేపట్టాలని, మార్పులు చేర్పులు చిరునామా మారిన వారు చేసుకున్న దరఖాస్తులను వెంటనే పరిష్క రించాలని ఆదేశించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జన గామ, స్టేషనఘన్‌పూర్ ఆర్డీవోలు మురళీ కృష్ణ, రామ్మూర్తి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పి.రవీందర్, సంబంధిత శాఖ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# మొబైల్స్ రికవరీలో ములుగు పోలీసులు భేష్

మొదటి పేజి తరువాయి:

పోర్టల్ ను మే 5, 2023 న పోలీసులు ప్రారంభించగా ఇప్పటి వరకు 417 మొబైల్ మిస్సింగ్ అభ్యర్థనలు అందడం జరిగిందని వీటిలో వెంటనే ప్రాథమికంగా సిం బ్లాక్ చేయడం జరిగిందని, వీటిలో యాక్టివ్ గా ఉన్న మొబైల్స్‌ను లైవ్ లొకేషన్ ద్వారా గుర్తించి దానిని పోలీస్ కాని స్టేబుల్‌ను పంపించి రికవరీ చేయడం జరిగిందని అన్నారు. సెల్ ఫోన్ యజమాని పత్రాలను పరిశీలించిన తరువాత మొబైల్‌ను యజ మానికి అందజేయ డం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఇప్పటి వరకు 100 మొబైల్స్ యొక్క పత్రాలను ధృవీకరించి బాధితులకు తిరిగి ఇవ్వడం జరిగిందని వివరించారు. పోగొట్టుకున్న 100 వ మొబైల్‌ను తిరిగి పొందిన వ్యక్తిగా రాజ్ కుమార్ భూపాల్ నగర్, ములుగు మండలం కు చెందిన వ్యక్తి అని ఎస్పీ పేర్కొన్నారు. అలాగే ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో మొబైల్ మిస్సింగ్ కేసుల పర్యవేక్షణకై కో ఆర్డినేటర్లను నియ మించడం జరిగిందని వారిని సంప్రదించా లన్నారు. అనతి కాలంలోనే 100 మొబై ల్స్‌ను రికవరీ చేసిన ములుగు జిల్లా ఐటి కోర్ టీం కానిస్టేబుల్ లు రాజేంద్ర ప్రసాద్, పీసీ నెంబర్ 534, దివ్య రాణి పీసీ నెంబర్ 189, మానస పీసీ నెంబర్ 185 ను దీనికి నోడల్ అధికారిగా ఉన్న స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ కిరణ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఈఐఆర్ పోర్టల్ నోడల్ అధికారి ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ కిరణ్, ములుగు ఎస్ఐ వెంకటేశ్వర్, సిఈఐఆర్ పోర్టల్ కానిస్టేబుల్స్ రాజేంద్ర ప్రసాద్, మానస, దివ్య లు పాల్గొన్నారు.



# ఆసుపత్రికి వచ్చే పెషంట్స్‌కి నాణ్యమైన వైద్యం అందించాలి

మహబూబాబాద్,డిసెంబర్20,ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పెషంట్స్‌కి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి అంబరీష అన్నారు. బుధ వారం జిల్లా వైద్యశాఖ కార్యాల యంలో వైద్యాధికారి అంబరీష ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో క్వాలిటీ అసిస్మెంట్ మేనేజర్ శృతి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే పెషంట్‌లకు క్లినికల్ సర్వీసెస్, ట్రీట్‌మెంట్ ప్రొటోకాల్స్, ఇన్ఫెక్షన్ కంట్రోల్, క్వాలిటి మేనేజ్‌మెంట్‌పై వైద్యాధికారులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గంగారం, కోమట్లగూడెం, కేసముద్రం, కొత్తగూడలో ఉండగా హెల్త్ వెల్నెస్ సెంటర్‌లు వడ్డెకొత్తపల్లి, గున్నెపల్లి, కొందికొండ, వెన్నారం, మర్రిగూడెం, కంబాలపల్లి, బాలాజీపేట, అమనగల్, కోరు కొండ పల్లి, నర్సింహులగూడెం, బతుత్తలపల్లి, వెలుబెల్లి, కామారాం, దుబ్బ గూడెం మొదలుగు కేంద్రాలు హెల్త్‌వెల్నెస్ సెంటర్లు ఎన్‌పాస్ కోసం ప్రపోజల్స్ పంపడం జరిగిందన్నారు.

# ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలి

మొదటి పేజి తరువాయి:



పరి రక్షించే ందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదే శించారు. బుధవారం ఐడ ఓసిలో జిల్లా అటవీశాఖ అధికారి రవి కిరణ్‌తో కలసి సమ న్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ భూములు పరిరక్షించేందుకు మున్సి పాలిటి, రెవెన్యూ, పోలీస్, అటవీశాఖలు సంయుక్తంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భవనాలు, కమ్యూనిటి హాల్స్, రహదారుల కొరకు సర్వే చేపట్టి సరిహద్దులు ఏర్పాటు చేయాలని సర్వే అధికారులను ఆదేశించారు. ముందుగా ప్రభుత్వ స్థలాన్ని అటవీశాఖ అధికారులు ఫెన్సింగ్‌తో ఆదీనంలోకి తీసుకోవాలని సూచించారు. తద నంతరం హద్దులు చేపట్టి స్థలాలను ప్రభుత్వ అవస రాలకు కేటాయించా లన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో అలివేలు, డిఎస్పి సత్యనారాయణ, ఎఫ్‌డివో కృష్ణమాచారి, ఏడి సర్వేయర్ నర్సింహమూర్తి, ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ ఉపేందర్, డిస్టిక్ మేనేజర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

## జిల్లా సమన్వయ అధికారి యాదగిరి

ములుగు, డిసెంబర్ 20, ప్రభాతవార్త :



గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం పలుకుతున్నట్లు టిఎస్‌డబ్ల్యూఆర్ఎస్ ములుగు జిల్లా సమన్వయ అధికారి యాదగిరి తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి 5 వ తరగతి ప్రవేశాల కోసం అర్హత కలిగిన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని ములుగు జిల్లా సమన్వయ అధికారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 18 నుండి జనవరి 6 వరకు విద్యార్థులు రూ. 100 రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. 2023-24 లో 4 వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గురుకుల ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11 న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించనున్నామని ఆయన కోరారు. గురుకులాల పాఠశాలలో సీటు సాధించుటకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని టిఎస్‌డబ్ల్యూఆర్‌స్ జాకారం ప్రిన్సిపాల్ యాదగిరి, టీఎస్‌డబ్ల్యుఆర్ఎస్ గర్ల్స్ ములుగు ప్రిన్సిపాల్ శారద, టిఎస్‌డబ్ల్యుఆర్ఎస్ ఏటూరునాగారం ప్రిన్సిపాల్ అంకయ్య లు తెలిపారు.